RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:188 హైదరాబాద్, ఆదివారం, 26 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00



భారత శక్తి
VOICE OF INDIAN

## కొండెక్కుతున్న చదువులు

దేశ విద్యావ్యవస్థకు సంబంధించి ఒక షాకింగ్ రిపోర్ట్ బయటకు వచ్చింది. విద్యా మంత్రిత్వ శాఖ యూడైస్ ప్లస్ నివేదిక 2023-24 పాఠశాలల కొరతను భారీగా నమోదు చేసింది. దేశవ్యాప్తంగా అడ్మిషన్ల సంఖ్య 37 లక్షల తగ్గుదల ఉంది. 2023-24 సంవత్సరంలో ఇంత తగ్గుదల సంభవించినప్పుడు ఏ సంవత్సరంలో గరిష్ట ప్రవేశాలు జరిగాయి. అసలు ఈ సారి ఎందుకు ఇంత పెద్ద మొత్తంలో అడ్మిషన్లు తగ్గాయో చూద్దాందేశంలో విద్యార్థుల సంఖ్య తగ్గడం విద్యా రంగానికి పెద్ద సవాలుగా మారుతోంది. యూడైస్ ప్లస్ నివేదిక 2023-24 నివేదిక వివిధ సామాజిక, ఆర్థిక కారణాలను హైలైట్ చేసింది. డేటా ప్రకారం, 2022-23లో విద్యార్థుల సంఖ్య 25.17 కోట్లుగా ఉండగా, 2023-24 నాటికి అది 24.80 కోట్లకు తగ్గింది. అంటే ఒక సంవత్సరంలో పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య 37 లక్షలు తగ్గింది.గణాంకాల ప్రకారం, పాఠశాలల్లో ప్రవేశం పొందే బాలురు, బాలికల సంఖ్య తక్కువగా ఉంది. నివేదిక ప్రకారం, 2023-24లో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులలో 21 లక్షల మంది అబ్బాయిలు, 16 లక్షల మంది అమ్మాయిలు తగ్గారు. అందులో మైనారిటీ విద్యార్థులు దాదాపు 20 శాతం, ఇందులో 79.6 శాతం ముస్లింలు, 10 శాతం క్రైస్తవులు, 6.9 శాతం సిక్కులు, 2.2 శాతం బౌద్ధులు, 1.3 శాతం జైనులు, 0.1 శాతం పార్సీలు ఉన్నారు.2023 సంవత్సరం నివేదిక విద్యార్థుల ప్రవేశం పరంగా మెరుగ్గా ఉంది. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం భారతీయ గ్రామాల్లో 98.4శాతం మంది పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారు. 2018లో ఈ సంఖ్య 97.2శాతం. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య తగ్గింది. అదే సమయంలో, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెరిగింది.కరోనా మహమ్మారి సమయంలో విద్య నాణ్యత క్షీణించిందని నివేదికలు సూచిస్తున్నాయి. వార్షిక విద్యా స్థితి నివేదిక 2022 ప్రకారం, ఆ సమయంలో ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 31శాతం మంది పిల్లలు ప్రైవేట్ ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. ఈ విషయంలో బీహార్ ముందంజలో ఉంది, ఇక్కడ 71.5శాతం, పశ్చిమ బెంగాల్‌లో 74శాతం మంది పిల్లలు ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. అయితే, ఈ గణాంకాలు ఆ సమయంలో 616 జిల్లాల్లోని 19,060 గ్రామాల్లో 7 లక్షల మంది పిల్లలపై నిర్వహించిన సర్వే ఫలితాలు ఇవి.విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 16 ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో 8వ తరగతి వరకు ఏ విద్యార్థినీ కూడా అదే తరగతిలో మళ్ళీ కొనసాగించేందుకు లేదా పాఠశాల నుంచి తొలగించేందుకు వీలులేదు. దీనినే నో డిటెన్షన్ విధానం అంటారు. పరీక్షలలో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా విద్యార్థులు పై తరగతులకు వెడతారు. ప్రాథమిక స్థాయిలో పిల్లల ఎన్‌రోల్‌మెంట్ పెంచడం, ఆహ్లాదకరమైన అభ్యసనం, పరీక్షల పట్ల భయం తగ్గించడం, డ్రాప్ ఔట్స్ కాకుండా చూడటం నో డిటెన్షన్ పాలసీ ప్రధాన లక్ష్యాలు.అయితే ఈ విధానం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే, అసెర్ నివేదికలు తేలుస్తున్నాయి. విద్యార్థులలో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యత లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన. అదే విధంగా 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్స్ అధికం అవుతున్నాయని వీరి విమర్శ. ప్రాథమిక స్థాయిలో 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండగా, 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్ శాతం 17గా ఉండటం గమనార్హం.నో డిటెన్షన్ విధానం వల్ల అభ్యసన సామర్థ్యాలు తగ్గుతున్నాయని, దానిని మార్చవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విజ్ఞప్తులు అందాయి. దేశంలో 23 రాష్ట్రాలు డిటెన్షన్ విధానాన్ని తీసుకురావాలని ప్రతిపాదించాయి. 2018లో విద్యా హక్కు చట్టానికి సవరణలు తెచ్చాక 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో డిటెన్షన్ విధానం అమలులోకి వచ్చింది. అయితే ఉభయ తెలుగు రాష్ట్రాలు నో డిటెన్షన్ విధానమే కొనసాగిస్తున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు ఏ నిర్ణయమూ తీసుకోలేదు.నూతన విధానం ప్రకారం 5, 8వ తరగతి విద్యార్థులు సంవత్సరాంతంలో నిర్వహించే పరీక్షల్లో ఖచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించని వారికి రెండు నెలల పాటు శిక్షణ అందించి, మళ్ళీ పరీక్ష నిర్వహిస్తారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. అదే తరగతిలో కొనసాగించినపుడు విద్యార్థి అభ్యసన లోపాలు గమనించి వాటిని పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలి. 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినీ బడిలో నుంచి తొలగించరాదని కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో పేర్కొంది. అందరికీ విద్య అందాలి, కానీ అదే సమయంలో విద్యార్థులు ఆశించిన సామర్థ్యాలు పొందేందుకు నూతన విధానం దోహదపడుతుందని, అభ్యసనలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందని కేంద్రం వాదన.కానీ డిటెన్షన్ విధానం తిరోగామక చర్యగా విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రాథమిక విద్యకు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యాహక్కు చట్టం ఉద్యమకారులు వాదిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశం ఉంది. ఫెయిల్ అయిన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం ఉంది. వారిలో న్యూనతాభావం ఏర్పడుతుంది. మళ్ళీ అదే తరగతి చదవాల్సి రావటం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉంది. డిటెన్షన్‌ను అధిగమించేందుకు పరీక్షలలో అనైతిక విధానాలకు పాల్పడే అవకాశం ఉంది. ప్రాథమిక స్థాయిలో ఆహ్లాదంగా జరగాల్సిన అభ్యసనం ఆందోళనాయుతంగా ఉంటుంది.

# పండుగలన్నీ ఆదివారాలే...

హైదరాబాద్, జనవరి 25, సెలవులు అంటే ఉద్యోగులకే కాదు, విద్యార్థులకు కూడా ఎంతో ఇష్టం! కానీ ఏటా లిమిటెడ్‌గా వచ్చే సెలవులే వీకెండ్‌లకు పడితే మాత్రం అసలు అసంతృప్తి తథ్యం. ఇప్పుడు అదే పరిస్థితి రిపబ్లిక్ డే (జనవరి 26) విషయంలో ఎదురైంది. ఈ ఏడాది రిపబ్లిక్ డే ఆదివారం రోజుకు వచ్చింది. సాధారణంగా ఇది నేషనల్ హాలీడే అయినప్పటికీ, వీకెండ్‌కి పడిపోయిన కారణంగా ఉద్యోగులు, విద్యార్థులు ప్రత్యేక సెలవును ఆస్వాదించలేకపోతున్నారు. "సంక్రాంతి తర్వాత వచ్చే ఈ బ్రేక్ చాలా అవసరమైంది.. కానీ వారం చివరికి వచ్చేయడంతో, సెలవు అని అసలు ఫీలింగే లేదు!" అని ఐటీ ఉద్యోగులు సోషల్ మీడియాలో తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు.ఐటీ రంగంలో పని చేసే వారు వీకెండ్ హాలీడేస్‌ను స్మార్ట్‌గా ప్లాన్ చేసుకుని చిన్న ట్రిప్స్ ప్లాన్ చేసుకోవడం సాధారణం. అయితే, జనవరి 26 ఆదివారం రావడం వల్ల ఈసారి అదీ అసాధ్యమైంది."ఒకరోజు ముందు లేదా తరువాత వచ్చుంటే నాలుగో శనివారం + ఆదివారం + రిపబ్లిక్ డే కలిపి లాంగ్ వీకెండ్ వచ్చేది" అంటూ నిరాశ వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది ఇదే సమస్య మార్చిలో కూడా ఎదురుకానుంది. ఉగాది (తెలుగు నూతన సంవత్సర దినోత్సవం) కూడా మార్చి 31, ఆదివారానికి వస్తోంది. అంటే ఉద్యోగులకు మరో సెలవు వృధా అయ్యిందన్న మాట. "ఏంటి బాబోయ్, ఏదైనా పెద్ద సెలవు వస్తుందనుకుంటే అది వీకెండ్‌కి పడుతుందే!" అని కొందరు మిమ్స్ పోస్ట్ చేస్తున్నారు.జనవరి 26, మార్చి 31 రెండూ వీకెండ్‌లకు వచ్చేయడంతో ఉద్యోగుల సెలవుల లెక్క తగ్గిపోతోంది. ఇకపై వచ్చే సెలవులైనా వర్కింగ్ డేస్‌లో వస్తాయా? లేకపోతే ఇవి కూడా ఇలాగే మిస్ అవుతాయా? అని ఉద్యోగులు, విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇప్పటికైతే 2025 కొత్త సంవత్సరంలో జనవరిలోనే పాఠశాలలు, కళాశాలలకు చాలా సెలవులు వచ్చాయి. జనవరి నెలలో నూతన సంవత్సరం, సంక్రాంతి, గణతంత్ర దినోత్సవం వంటి అనేక సెలవులు ఉంటాయి. 2025 జనవరి నెలలో మొత్తం 31 రోజులు ఉంటే, 8 రోజులు సెలవులు ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా సెలవు ప్రకటించింది. కాబట్టి, విద్యార్థులు, ఉద్యోగులు ఆ రోజు పాఠశాలలు ,కార్యాలయాలకు వెళ్లకుండా ఎంజాయ్ చేశారు. జనవరి 13 సోమవారం భోగి పండుగ , జనవరి 14 మంగళవారం సంక్రాంతి సెలవు పండుగ ..మరుసటి రోజు, జనవరి 15న, కనుమ పండుగకు ఐచ్ఛిక సెలవు ప్రకటించారు. మునుపటి రోజు ఆదివారం.. కాబట్టి జనవరి 12 నుండి 15 వరకు వరుసగా నాలుగు రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు వచ్చాయి. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ సెలవు దినం అవుతుంది.ఆ రోజు ఆదివారం కాబట్టి దానిని సాధారణ సెలవు దినంతో కలిపి ఉంచుతారు. జనవరిలో, 5, 12, 19, 26 తేదీలు ఆదివారాలు కాబట్టి, సాధారణ సెలవు దినం ఉంటుంది. ఈ నాలుగు రోజుల్లో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మనం ఈ విధంగా చూస్తే, జనవరిలో సెలవులు విద్యార్థులకు, ఉద్యోగులకు బాగానే కలిసొచ్చిందని చెప్పొచ్చు.

## రక్షణ రంగంలో భారత్ మరో మైలురాయి

ముంబై, జనవరి 25, భారతదేశం స్వశక్తితో వ్యూహాత్మక ఆయుధాలను తయారుచేసుకుంటూ ఒక్కో అడుగు ముందుకేస్తుంది. ఈ క్రమంలో సూపర్ సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేయడంలో దృష్టిసారించింది.. తద్వారా దేశ రక్షణ రంగం సరికొత్త మైలురాళ్లను చేరుకుంటుంది. తాజాగా.. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) విభాగమైన హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ల్యాబోరేటరీ (డీఆర్డీఎల్) దీర్ఘకాలిక సూపర్ సోనిక్ కంబష్టన్ రాంజెట్ (స్క్రాంజెట్) ఇంజిన్ ను విజయవంతంగా గ్రౌండ్ టెస్ట్ చేసింది. 120 సెకన్లపాటు గ్రౌండ్ టెస్ట్ జరిపినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. హైపర్ సోనిక్ క్షిపణులు ధ్వని వేగంకంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణిస్తాయి. అంటే ఇవి మాక్5 కంటే వేగంగా దూసుకుపోతాయిభారతదేశంలో అత్యంత విశ్వసనీయ ప్రొవైడర్ – స్టార్ హెల్త్‌తో ఆన్‌లైన్‌లో ఆరోగ్య భీమాను కొనండి. పన్ను ఆదా చేయండి, మీ ప్రియమైనవారికి అవసరమైన రక్షణను అందిస్తూ తక్షణమే భద్రత కల్పించండి.డీఆర్డీఓ చేపట్టిన ప్రయోగం విజయవంతం కావడం పట్ల చైర్మన్ డాక్టర్ వీ సమీర్ కామత్, ఇతర బృందాన్ని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభినందించారు. తరువాతి తరం హైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో ప్రస్తుతం విజయవంతం అయిన ప్రయోగం ఒక ముఖ్యమైన దశ అని చెప్పారు. డీర్డీవో అధికారి ఒకరు మాట్లాడుతూ.. అమెరికా, రష్యా, చైనా, భాతరదేశం హైపర్ సోనిక్ టెక్నాలజీపై పనిచేస్తున్న దేశాలలో ఉన్నాయని, ఈ సాంకేతికతకు కీలకం స్క్రామ్‌జెట్ ఇంజిన్‌లలో ఉందని తెలిపారు. హైపర్ సోనిక్ క్షిపణులు 5,400 కిలో మీటర్ల (మాక్ 5) వేగంతో ప్రయాణించగలవు. ఇవి ధ్వనివేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత్ హైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో మరో అడుగు ముందుకేసింది.భారతదేశం హైపర్ సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేయడంలో వేగంగా ముందడుగు వేస్తోంది. ఈ క్రమంలో భారత్ సరిహద్దు దేశాలైన పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ వంటి దేశాలకు పెద్ద సవాలు అని చెప్పొచ్చు. ఎందుకంటే.. ఈ క్షిపణులను అత్యంత అధునాతన వాయు రక్షణ వ్యవస్థలతో ట్రాక్ చేయడం, అడ్డుకోవడం దాదాపు అసాధ్యంహైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధి చాలా సవాళ్లతో కూడుకున్నది. తక్కువ ఎత్తులో ప్రయాణించడం వీటి ప్రత్యేకత. హైపర్ సోనిక్ క్రూజ్ క్షిపణులు స్క్రామ్ జెట్ ఇంజిన్ లను ఉపయోగించుకొని తమ ప్రయాణ మార్గమంతటా హైపర్ సోనిక్ వేగాన్ని ప్రదర్శిస్తాయి. ఈ ఇంజిన్లు లోనికి వచ్చే గాలిని సంపీడనానికి గురిచేసి, ఇంధనంతో మిశ్రమం చేస్తాయి. ఆ తరువాత చెలరేగే ప్రజ్వలనతో సూపర్ సోనిక్ వేగం సాధ్యమవుతుంది.

## ఫూట్ పాత్ పై దూసుకుపోయిన కారు.. ఒకరు మృతి

హైదరాబాద్

బంజారాహిల్స్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. క్యాన్సర్ ఆసుపత్రి వద్ద ఫుట్ పాత్ మీదకు దూసుకెళ్లింది ఓ కారు. ఫుట్ పాత్ మీద నిద్రిస్తున్న వ్యక్తి స్పాట్ లోనే మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. కారును అక్కడే వదిలేసి కారులోని వ్యక్తులు పారిపోయారు. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన పై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## మిస్టరీగా మారిన మునీరాబాద్ మర్డర్ కేసు

హైదరాబాద్, జనవరి 25, హైదరాబాద్‌లో వరుస దారుణ హత్యలు కలకలం రేపుతున్నాయి. మహిళలపై హత్యలు నగరవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తరుచుగా మహానగరంలో ఎక్కడో ఓ చోట మహిళలపై దారుణ హత్యలు జరుగుతూనే ఉన్నాయి. రెండ్రోజుల క్రితం భార్యను కిరాతకంగా హతమార్చి కుక్కర్లో ఉడికించిన ఘటన మరువకముందే? మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగిన యువతి దారుణ హత్య కలవరపెడుతోంది. బండరాళ్లతో కొట్టి, ఆపై పెట్రోల్ పోసి బాడీని తగలబెట్టడం భయానికి గురిచేస్తోంది.చనిపోయింది వివాహితే అంటున్నారు పోలీసులు. నిర్మానుష్య ప్రదేశం కాబట్టి.. ఇష్టంతోనే వచ్చి ఉంటుందని చెబుతున్నారు. మరి ఆ మహిళ ఎవరితో వచ్చిన్నట్లు?? అక్కడి వచ్చాక ఏం జరిగింది?? పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన మర్డరా..? లేక గొడవ వల్లే హత్య జరిగిందా?? అసలు హత్య మాత్రమేనా?? లేక అత్యాచారం చేసి హత్య చేశారా?? అంటే ఇప్పటివరకూ నో ఇన్ఫర్మేషన్అతికిరాతకంగా చంపి.. డెడ్‌బాడీని గుర్తుపట్టలేనంతగా కాల్చేశారు దర్మార్గులు. ఏ ఒక్క క్లూ దొరక్కుండా చేశారు. అయితే ఆమె చేతిపై రెండు టాటూలుండటం? అదీ ఇద్దరు అబ్బాయిల పేర్లు ఉండటం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. మరి ఆ పేర్లు ఎవరివో కనుక్కునే పనిలో పడ్డారు పోలీసులు. అంతేకాదు? మృతురాలి వయస్సు కూడా 25ఏళ్ల లోపేనని అంచనా వేస్తున్నారు.ఇక ఈ మర్డర్ 2019 దిశ ఘటనను పోలి ఉంది. ఒకటి రెండు విషయాలు మినహా మాగ్జిమమ్ అదే సీన్ రిపీట్ అయ్యింది. అప్పుడూ అంతే ఓ వెటర్నరీ డాక్టర్‌ను అత్యాచారం చేసి? ఆ తర్వాత హత్య చేశారు. పోలీసులకు దొరక్కుండా నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తగలబెట్టారు. అప్పట్లో ఆ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఇప్పుడూ అదే తరహాలో ఓ యువతిని హతమార్చడం కలవరపెడుతోంది.ఇక ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్‌ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. క్లూస్ టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ సాయంలో ఇప్పటికే ఆధారాలు సేకరించారు. ఎక్కడైనా మిస్సింగ్ కేసులు నమోదయ్యాయేమోనని పరిశీలిస్తున్నారు. బాధితురాలికి చెందిన కొన్ని నగలను ఘటనాస్థలంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివాహిత ఎడమ చేతికి నరేంద్ర, కుడి చేతికి శ్రీకాంత్ రోహిత్ పేరుతో టాటూలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం రిపోర్ట్ వస్తే మరిన్ని కీలక విషయాలు బయటకొస్తాయంటున్నారు. మొత్తంగా? మునీరాబాద్ మర్డర్ మిస్టరీగా మారింది. ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు వెతికే పనిలో పడ్డారు పోలీసులు.

## శతాధిక (మేదరి) రాములు మృతి తీరని లోటు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి

## కమాన్ పూర్ రామగిరి మండలం

కల్వచర్ల గ్రామ శతాధిక వృద్ధ శిఖామణి యనమనగాండ్ల (మేదరి) రాములు(106) ఇక లేరని తెలియడం బాధకరం అని ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు..శుక్రవారం రాత్రి సుమారు 7.30 గంటలకు కాలం చేశారు అన్న విషయాన్ని తెలుసుకొని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి వెళ్లి నివాళులు అర్పించి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. శనివారం మధ్యాహ్నం వారి అంత్యక్రియలు కల్వచర్ల గ్రామంలో జరగనున్నాయి. ఊరిలో వారి సేవలు అమోఘం. వారి జీవితం నుండి చాలా నేర్చుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి, వారికి దేవుని పట్ల భక్తి భావం, రామాయణ, మహాభారత, భాగవతం, సంబంధించిన విషయాలలో, మన సంప్రదాయాల విషయంలో, జానపద పాటలలో వారికున్న జ్ఞానం అమోఘం. వారి జీవితం అందరికీ ఆదర్శం గా నిలిచారు. వారి కుటుంబానికి ఆయన లోటు ఎవరు తీర్చలేరని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నము. ఈ కార్యక్రమంలో బుస బాపన్న,బర్ల కనకయ్య తదితరులు ఉన్నారు.

# మారుతున్న గుజరాత్...

గాంధీనగర్, జనవరి 25, ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా మారుతున్న గుజరాత్ రూపురేఖలుబహుళ జోన్‌లు ఉన్నాయి. బ్లాక్ 1: గేమ్స్ జోన్ , బ్లాక్ 2: అంకితమైన పికిల్ బాల్ కోర్టు, బ్లాక్ 3: బాక్స్ క్రికెట్ సౌకర్యాలు, బ్లాక్ 4: బాస్కెట్‌బాల్ కోర్టు, బ్లాక్ 5: ఫుడ్ జోన్, అలాగే రెండు పార్కింగ్ బ్లాక్‌లు



ఏర్పాటు చేసింది అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్. అహ్మదాబాద్‌లో మరో 10, సూరత్‌లో 2, వడోదరలో 4, రాజ్‌కోట్‌లో 2 మరియు గాంధీనగర్ మహానగర్ పాలికాలోని 2 వంతెనలను ఈ చొరవ కింద ఇదే విధంగా మార్చనున్నారు.పట్టణ స్థలాల సామర్థ్యాన్ని పెంచాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రిడ్జి కింద నిరుపయోగంగా ఉన్న ప్రాంతాలను క్రీడా కేంద్రాలుగా మార్చాలని ప్రధానిమోదీ సూచించారు. ప్రధాని మోదీ సూచనల మేరకు గుజరాత్ ప్రభుత్వం వంతెనల కింద ఉపయోగించని ప్రాంతాలను క్రీడా కేంద్రాలుగా మారుస్తోంది. ప్రజా స్థలాలను పునరుజ్జీవింపజేయడానికి, ఆరోగ్యం, ప్రజా శ్రేయస్సు, సంస్కృతిని పెంపొందించడానికి గుజరాత్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.ఇటీవల గుజరాత్ పర్యటనలో, ప్రధాని మోదీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిల కింద ప్రాంతాన్ని సముచితంగా ఉపయోగించుకోవాలని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి చూసించారు. తద్వారా యువత క్రీడలలో పాల్గొనేందుకు, వృద్ధులు తమ సమయాన్ని గడిపేందుకు, ఆహార దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి, ఎలాగే ఎందరికో ఉపాధి లభిస్తుంది.కొన్ని బ్లాక్‌లను పార్కింగ్ కోసం కేటాయించాలని, స్టాళ్ల ద్వారా స్థానిక ఆహారాన్ని ప్రోత్సహించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది.కొన్ని బ్లాక్‌లను పార్కింగ్ కోసం కేటాయించాలని, స్టాళ్ల ద్వారా స్థానిక ఆహారాన్ని ప్రోత్సహించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇలా ఏర్పాటు చేసే స్టాళ్లలో స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలకు ఎక్కువ ఉపాధి కల్పించాలని ప్రధాని మోదీ సూచించారు. పిల్లలు క్రీడలలో పాల్గొనడానికి, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండటానికి ఈ సౌకర్యాలు సహాయపడాలని ప్రధాని అభిప్రాయపడ్డారు. మోదీ ఆలోచనలకు అనుగుణంగా అండర్‌బ్రిడ్జ్ స్థలాలను శక్తివంతమైన క్రీడా కేంద్రాలుగా మార్చేంది అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఖాళీ స్థలాలను వినూత్న అవసరాలకు ఉపయోగించారు. అహ్మదాబాద్‌లోని నార్త్-వెస్ట్ జోన్‌లోని గోటా వార్డ్‌లోని సిఐఎంఎస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద హోంమంత్రి అమిత్ షా అలాంటి ఒక సదుపాయాన్ని ప్రారంభించారు.అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నార్త్-వెస్ట్ జోన్‌లోని గోటా వార్డ్‌లోని సిఐఎంఎస్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సైన్స్ సిటీ వైపు కొత్తగా నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. అనంతరం ప్రముఖులు క్రీడా ప్రాంగణంలో వివిధ విభాగాలను సందర్శించారు. అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా ఇస్కాన్ నుండి పక్వాన్ వరకు విస్తరించి ఉన్న రాబోయే ప్రతిష్టాత్మక రహదారి ప్రాజెక్ట్‌పై ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి పరిశీలించారు.

# కేసులలో శిక్షల శాతం కన్విక్షన్ రేట్ పెంచాలి

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట జనవరి 25

కేసులలో నిందితులకు శిక్షలు పడేటట్టు కోర్టు కానిస్టేబుల్ కీలక పాత్ర వహించాలి.నాన్ బేలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలి. బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలి. క్రమశిక్షణతో పారదర్శకంగా విధులు నిర్వహించాలిపోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంచాలిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు.

కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే సిబ్బంది సిడిఓ తో కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

ఈమాట్లాడుతూ. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ఎస్సీ ఎస్టీ ఫోక్సో మర్డర్, రాబరీ కేసులలో శిక్షల శాతం కన్విక్షన్ రేట్, పెంచాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని తెలిపారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సాక్ష్యం చెప్పే సమయంలో సాక్షులకు కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని సూచించారు. సాక్షులను షెడ్యూల్ ప్రకారం తప్పకుండా కోర్టులో హాజరు పరచాలని సూచించారు. కోర్టు కానిస్టేబుల్ యూనిఫాం వేసుకుని కోర్టుకు వెళ్లాలని సూచించారు. నాన్ బేలబుల్ వారెంట్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రయిల్ బేక్ కావద్దని తెలిపారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ మరియు గ్రేవ్ కేసులలో సంబంధిత సాక్షులను కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని సూచించారు. నేరస్థులకు కేసులలో శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. మరియు నేరస్తులలో మార్పు వస్తుందన్నారు, నేరస్తులకు శిక్ష పడితే ప్రజలలో భద్రతా భావం పెరుగుతుందన్నారు. ప్రజల భద్రతా భావాన్ని పెంచడం మనందరి బాధ్యతని తెలిపారు. నేరస్తులకు శిక్షలు పడే విధంగా కోర్టు డ్యూటీ అధికారులు విధులు నిర్వహించాలన్నారు. నాన్ బేలబుల్ వారెంట్స్ పై పెండింగ్ ఎందుకు ఉందో క్లుప్తంగా అడిగి తెలుసుకుని ఎగ్జిక్యూటివ్ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పోక్సో క్రైమ్ అగ్నిస్ట్ ఉమెన్ కేసులలో ఉన్న ప్రాపర్టీని త్వరగా కోర్టులో డిపాజిట్ చేయాలని తెలిపారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో ట్రాయల్ సమయంలో సంబంధిత ఇన్వెస్టిగేషన్ అధికారులు తప్పకుండా మానిటర్ చేయాలని సూచించారు. కోర్టు అధికారులతో సంబంధిత ఏపీపీ, మరియు పిపిలతో మంచి లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని సూచించారు. చార్జిషీట్ కోర్టులో దాఖలు చేసేటప్పుడు సంబంధిత పేపర్లు అన్నీ ఒకసారి చెక్ చేసుకుని దాఖలు చేయాలని చెప్పారు. కోర్టు డ్యూటీ వర్టికల్ లో పారదర్శకంగా విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు అందజేస్తామని తెలిపారు. సమన్స్, వారెంట్ మరియు కోర్టు డిస్పోజల్ కన్విక్షన్, కాంప్రమైజ్, అక్విట్ తదితర సమాచారాన్ని ప్రతి రోజు సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు, సమన్స్, వారెంట్స్ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు, ప్రతి శనివారం పోలీస్ స్టేషన్లో సిడిఓ మీటింగ్ నిర్వహించి గత వారం నుండి కోర్టులో జరిగిన ట్రాయల్స్, అక్విటైన కేసుల గురించి, శిక్షలు పడ్డ కేసుల గురించి, సమన్స్, వారెంట్, ఎగ్జిక్యూటివ్ మరియు ఇన్వెస్టిగేషన్లో ఏమైనా పొరపాట్లు ఉంటే ప్రతి ఒక్కరికి తెలియపరచాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నుండి చార్జిషీట్ వరకు ప్రతి ఒక్కటి సక్రమంగా ఉండేటట్లు మానిటర్ చేయాలని సూచించారు. తప్పకుండా 60 రోజులలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. కోర్టు డ్యూటీ ఆఫీసర్ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కన్విక్షన్ రేటు పెంచాలని సూచించారు. ప్రతి కోర్టు డ్యూటీ అధికారి నీతి నిజాయితీగా విధులు నిర్వహించాలని సూచించారు. కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిఎన్ఎస్, భారతీయ సాక్ష్యా అధినియం బిఎస్ఏ, 2023 నూతన చట్టాల గురించి, ప్రాసెస్, పెండింగ్ ఉన్న నాన్ బెలబుల్ వారెంట్స్, ఆన్లైన్ డాటా గురించి కోర్టు మానిటర్ ఎస్ఐ నరసింహారావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన చట్టాల్లో ఉన్న శిక్షలు గురించి మరియు కోర్ట్ ప్రాసెస్ గురించి తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సమావేశంలో కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, కోర్టు లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ఓటు ముఖ్యమైనది..

## డిప్యూటీ తాసిల్దార్ ముజీబ్...

దుంబ్రిగుడదేశ నిర్మాణంలో ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనదని మండల డిప్యూటీ తాసిల్దార్ ముజీబ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు 15వ ఓటు హక్కు దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రధాన మూడు రోడ్ల కూడలి వద్ద ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ముజీబ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే దేశం గొప్పతనం గురించి, ప్రజాస్వామ్యం గురించి విద్యార్థులకు బోధిస్తే వారికి ఓటు విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. మనిషి జీవనానికి స్వేచ్ఛ అవసరమని, ప్రజాస్వామ్యం నుండే ఆ స్వేచ్ఛ లభిస్తుందని, అప్పుడే పిల్లలకు ఓటు విలువ తెలుస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు ముఖ్యమని, దేశభక్తి ఉంటే ఓటు విలువ తెలుస్తుందని చెప్పారు. గతంలో ఎంతోమంది పోరాటం చేయడం వల్లనే స్వాతంత్ర్యం వచ్చిందని, అప్పటి దేశభక్తి ప్రస్తుత తరంలో కనబడటం లేదన్నారు. ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఓటు ప్రతి ఒక్కరి కంఠ ధ్వని గా పేర్కొన్నారు. ఓటు వేయడానికి ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని, 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా చేరాలని తెలిపారు.

# విజయసాయి విషయంలో సమ్ థింగ్ రాంగ్...

విజయవాడ, జనవరి 25

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి గుడ్ బై చెప్పారు. ఈ మేరకు సంచలన నిర్ణయం తీసుకున్నారు. రేపు రాజ్యసభ సభ్యత్వానికి తాను రాజీనామా చేయబోతున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీలో చేరబోవడం లేదని, ఈ నిర్ణయం పూర్తిగా వ్యక్తిగతమని ఆయన తెలిపారు. తనకు, చంద్రబాబుకు మధ్య వ్యక్తిగత విభేదాలు లేవంటూ విజయసాయిరెడ్డి చెప్పారు. అయితే ఆయన ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. చెప్పలేదు కూడా. కానీ ఏదో జరిగి ఉంటుందన్నది మాత్రం రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. జగన్ ను వీడి రాజకీయాల నుంచి తప్పుకోవాలన్న నిర్ణయానికి వచ్చారంటే బలమైన కారణమే ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై రాజ్యసభ రెన్యువల్ చేసినా... జగన్ విజయసాయిరెడ్డికి తగిన ప్రాధాన్యత ఇస్తూనే ఉన్నారు. విశాఖ ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. జగన్ పార్టీ పెట్టిన నాటి నుంచి ఆయన వెంటే ఉన్నారు. జగన్ తో పాటు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. విజయసాయిరెడ్డికి రెండోసారి కూడా రాజ్యసభ పదవిని జగన్ రెన్యువల్ చేశారు. అయితే విజయసాయిరెడ్డి హఠాత్తుగా మొత్తానికి మొత్తం రాజకీయాల నుంచి తప్పుకోవడమంటే సమ్ థింగ్ రాంగ్ అన్నది వైసీపీ నేతల నుంచి వినిపస్తున్న కామెంట్స్. విజయసాయరెడ్డి జగన్ కష్టాల్లో ఉన్నప్పుడల్లా వెంటే ఉన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డికి అంటే 2019 నుంచి 2024 వరకూ పెద్దగా ప్రాముఖ్యత లభించలేదన్నది ఒక కారణంగా కనిపిస్తుంది. సమావేశం ప్రధానంగా కాకినాడ పోర్టు కేసు రాజీనామాకు అసలు కారణంగా తెలుస్తుంది. ఈడీ కేసు మెడకు చుట్టుకోవడంతో పాటు కాకినాడ పోర్టు తిరిగి చేజారి పోవడం



కూడా రాజీనామాకు కారణమని చెబుతున్నారు. తన వల్ల అన అల్లుడు వ్యాపారాలపై ప్రభావం చూపుతుందని కూడా ఆయన ఆలోచించినట్లు కనపడుతుంది. జగన్ కు కుడిభుజంగా... మరొక వైపు విజయసాయిరెడ్డి జగన్ కు కుడి భుజంగా ఉంటున్నారు. పార్టీలో నెంబర్ టూ స్థానంలో ఉన్నారు. అయితే ఇంతటి అకస్మాత్తు నిర్ణయం ఎందుకు తీసుకున్నారన్నది మాత్రంర జగన్ కు కూడా అర్థం కాకుండా ఉంది. తన భవిష్యత్ ఇక వ్యవసాయంగానే ఉంటుందని తెలిపారు. ఇటీవల కాలంలో విజయసాయిరెడ్డి కొంత రాజకీయాలపై అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆయనను ఈడీ విచారించింది. దీంతో పాటు విజయసాయిరెడ్డి తనకు, చంద్రబాబుకు మధ్య వ్యక్తిగత విభేదాలు లేవని ఆయన వ్యాఖ్యానించారు. ఆయనను ఇటీవల వైసీపీ ఇన్ ఛార్జిగా విశాఖకు నియమించినా హటాత్తుగా నిర్ణయం తీసుకోవడంపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఇది నిజంగా జగన్ తో పాటు క్యాడర్ లోనూ కోలుకోలేని దెబ్బేనని అనుకోవాలి. రాజ్యసభలో వైవీ సుబ్బారెడ్డికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా రాజీనామాకు ఒక కారణంగా చూడాలంటున్నారు. మొత్తం మీద విజయసాయిరెడ్డి రాజీనామాల వైసీపీలో బాంబు పేలినట్లయింది.

==============================

# వైసీపీలో ఏం జరుగుతోంది....

విజయవాడ, జనవరి 25, ( వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఆయనతో పాటు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి కూడా రాజీనామా చేశారు. వైసీపీలో కీలకమైన నాయకులు పార్టీకి ఒకే రోజు రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాయి. వైసీపీలో నంబర్ 2 స్థానంలో తిరుగు లేని అధికారాన్ని అనుభవించిన సాయిరెడ్డి అనూహ్యంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు.వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వ్యాపార నిర్వహణ బాధ్యతల నుంచి మొదలైన సాయిరెడ్డి పయనం అనూహ్యంగా ముగించారు. జగన్ రాజకీయాల్లోకి రాక ముందు నుంచి ఆయనతో కలిసి సాయిరెడ్డి పయనించారు. కొన్నేళ్లుగా ఇద్దరి మధ్య దూరం



పెరిగినట్టు వైసీపీ వర్గాల్లో ప్రచారం జరిగినా ఎన్నికలకు కొద్ది నెలల ముందు ఆయనకు కీలక బాధ్యతలు దక్కాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో సాయిరెడ్డి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. 2022లో వైసీపీ ఉత్తరాంధ్ర బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని జగన్ తప్పించినప్పటి నుంచి ఇద్దరి దూరం పెరిగినట్టు సన్నిహితులు చెబుతున్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాయిరెడ్డి తిరుగులేని అధికారాన్ని ప్రదర్శించారు. వైసీపీలో జగన్ తర్వాత స్థానాన్ని సాయిరెడ్డి పోషించారు. ఈ క్రమంలో పార్టీలో మిగిలిన ముఖ్య నేతలతో ఆయనకు పొసగలేదు. ఉత్తరాంధ్రలో ప్రధానంగా విశాఖపట్నంలో తలెత్తిన వివాదాలకు సాయిరెడ్డి కేంద్ర బిందువుగా మారారు. భూవివాదాలు, సెటిల్మెంట్ల ఆరోపణలు, ప్రతిపక్షాల విమర్శలకు విశాఖ కేంద్రంగా మారింది. దీంతో పాటు పార్టీలో ఆధిపత్య పోరులో ఆయన ఒంటరి అయ్యారు. ఓ వైపు వైవీ సుబ్బారెడ్డి, మరోవైపు సజ్జల వంటి వారి నుంచి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో 2022లో అనూహ్యంగా ఉత్తరాంధ్ర ఇన్ఛార్జి బాధ్యతల నుంచి సాయిరెడ్డిని తప్పించారు. ఉత్తరాంధ్ర బాధ్యతలు తప్పించిన తర్వాత సాయిరెడ్డి దాదాపు ఆర్నెల్ల పాటు తాడేపల్లికి కూడా రాలేదు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన నేతలు సమర్థంగా వ్యవహరించక పోవడం, ప్రత్యర్థులపై దూకుడు ప్రదర్శించ లేకపోవడం వంటి కారణాలతో అనివార్యంగా సాయిరెడ్డికి పార్టీ బాధ్యతలు అప్పగించాల్సి వచ్చింది. దాదాపు ఏడాది తర్వాత సాయిరెడ్డికి పార్టీ అనుబంధ విభాగాల బాధ్యతల్ని అప్పగించారు. ఆ తర్వాత కొద్ది నెలలకు దక్షిణ కోస్తా జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ప్రకాశం, తిరుపతి, నరసరావుపేట, నెల్లూరు జిల్లాలను సాయిరెడ్డికి అప్పగించారు.ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎంపికతో పాటు ఎన్నికల నిర్వహణ, సమన్వయం వంటి అంశాల్లో సాయిరెడ్డి చురుగ్గానే వ్యవహరించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత పరిణామాలు మారిపోయాయి. వివాదాలు చుట్టు ముట్టాయి. వ్యక్తిగతంగా సాయిరెడ్డి చిక్కుల్లో పడ్డారు. మరోవైపు పార్టీ ఓటమికి కారణాలను బేరీజు వేసుకునే క్రమంలో 2019-24 మధ్య కీలకంగా వ్యవహరించిన నేతల తీరుతో ఎక్కువ నష్టం జరిగిందనే భావన జగన్మోహన్ రెడ్డిలో పెరిగినట్టు వైసీపీ నేతలు చెబుతున్నారు. పార్టీ ఓటమితో పాటు ఇతర అంశాలకు ముఖ్య నేతల్ని నిందించడం వారికి మనస్తాపం కలిగించినట్టు సన్నిహితులు చెబుతున్నారు. రాజకీయ కారణాలతో పాటు వైసీపీ ముఖ్య నాయకుల వరుస రాజీనామాల వెనుక కేసుల భయం వెంటాడినట్టు విశ్వసనీయ వర్గాలు సమాచారం. విజయసాయిరెడ్డి ఇప్పటికే జగన్ మోహన్ రెడ్డి ఎదుర్కొంటున్న పలు కేసుల్లో సహ నిందితుడిగా ఉన్నారు. వైసీపీ ఓటమి తర్వాత ఆయనపై మరో కేసు నమోదైంది. ఈ కేసు వ్యవహారంలోనే తాజా రాజకీయ పరిణామాలు జరిగి ఉంటాయనే అనుమానాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. కాకినాడ సీ పోర్ట్ వ్యవహారం కొద్ది రోజులుగా ఏపీ రాజకీయాల్లో కాక రేపుతోంది. అనూహ్యంగా ఈ వ్యవహారంలో కొద్ది రోజుల గతంలో జరిగిన క్రయవిక్రయాలు రద్దైనట్టు వార్తలు వెలువడ్డాయి. ఇది జరిగిన రెండు రోజులకే అనూహ్యంగా సాయిరెడ్డి రాజీనామా వెనుక ఏదో జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.వైసీపీలో ఒకే రోజు ఇద్దరు ఎంపీల రాజీనామా చేయడం వెనుక వ్యూహాత్మక ఎత్తుగడలనే అనుమానాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో వైసీపీ కేవలం 11 స్థానాలకు పరిమితం అయ్యింది.లోక్‌సభలో ఆ పార్టీకి ముగ్గురు మాత్రమే ఎంపీలు ఉన్నారు. రాజ్యసభలో బీజేపీకి ఎంపీల అవసరం ఉంది. కీలక బిల్లుల్ని నెగ్గించుకోవడానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ క్రమంలో వైసీపీ సభ్యులు రాజీనామాలు చేస్తే ఏర్పడే ఖాళీల్లో బీజేపీ దక్కించుకోవచ్చు.సంఖ్యాబలం నేపథ్యంలో టీడీపీ-బీజేపీ కూటమికి అవి దక్కుతాయి. సాయిరెడ్డి, అయోధ్య రామిరెడ్డితో పాటు మరో ఎంపీ కూడా రాజీనామా చేస్తారని ఏపీ రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బీదమస్తాన్ రావు, ఆర్ కృ?ష్ణయ్య, మోపిదేవిలు వైసీపీ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు తిరిగి ఎంపీలుగా ఎన్నికయ్యారు. టీడీపీ నుంచి సానా సతీష్ గెలిచారు. ఇప్పుడు మరికొన్ని స్థానాలు ఖాళీ అయితే అవి కూటమి ఖాతాకు దక్కుతాయి. వైసీపీ ఎంపీల రాజీనామాలు వ్యక్తిగత కారణాలతో అయినా జగన్ సమ్మతితోనే జరిగి ఉండొచ్చనే ప్రచారం కూడా ఉంది.

# ఇప్పటిదాకా ఇరవై కిడ్నీ సర్జరీలు ఒక్కో సర్జరీకి 50 నుంచి 60 లక్షలు వసూలు

హైదరాబాద్ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న అలకనంద ఆసుపత్రిలో ఎలాంటి అనుమతులు లేకుండా కిడ్నీ మార్పిడి చికిత్స చేస్తున్నారన్న సమాచారం తో తనిఖీలు చేయటం జరిగిందని రాచకొండపోలీసు కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. 15 మంది నిందితుల్లో 9 మందిని అరెస్ట్ చేసి ఒక కారు. ఐదు లక్షల రూపాయల నగదు, పది మొబైల్స్ , సర్జికల్ కిట్ స్వాధీనం చేసుకున్నారు. సీపీ మాట్లాడుతూ అలకనంద ఆసుపత్రి ఓనర్ సుమంత్ ను అరెస్ట్ చేయటం జరిగినది. ఈ కిడ్నీ రాకెట్ లో డాక్టర్ అవినాష్ ప్రదాన పాత్ర . పోషిస్తున్నాడు. బయటి నుండి వైద్యులను తీసుకుని వచ్చి సర్జరీ లు చెపిస్తున్నాడు. ఇతను 2022 లో జనని, మరొక ఆసుపత్రి నడిపాడు రెండు ఆసుపత్రుల్లో నష్టం వచ్చింది. చైనాలో అవినాష్ డాక్టర్ చదవడం జరిగింది. 20 మందికి కిడ్నీ సర్జరీలు చేసినట్లు తెలిసింది. అవినాష్, రవి,మిశ్రా, గోపి,మరో నలుగురు మెడికల్ అసిస్టెన్స్ లను అరెస్ట్ చేయటం జరిగింది. ఇప్పటి వరకు ముఠా సభ్యులు12 కోట్ల రూపాయలు వసూలు చేయటం జరిగింది. ఒక్కో సర్జరీ కి 50 నుండి 60 లక్షలకు వసూలు చేసి దాతకు 25 లక్షల రూపాయలు మాత్రమే ఇస్తున్నట్లు తేలిందిని అన్నారు..

# ఏలూరు జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

ఏలూరు జనవరి 25

ఏలూరు జిల్లా మండవల్లి మండలం బైరవపట్నం లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఘటనలో పక్షులను వేటాడే వేటగాళ్లకు చెందిన 20 ఇళ్లు దగ్ధం అయ్యాయి. పక్షులను బెదిరించే నాటు తుపాకీ లో వాడే మందు గుండు సామాగ్రికి దోమల అగరబత్తీ అంటుకుంది. దాంతో నిప్పురవ్వలు చెలరేగాయి. నివాసాల్లోని గ్యాస్ సిలిండర్లు పేలడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. అగ్నికీలల ధాటికి ఇల్లు పూర్తిగా కాలి బూడిదైయాయి. ప్రమాదంలో ఆరుగురుకి తీవ్రగాయాలు అయక్యాయి. వారిలో ముగ్గురు చిన్నారులు, ఒక మహిళ వున్నారు. బాధితులను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అరకులో కోల్డ్ ఫెస్టివల్...

అల్లూరు, జనవరి 25, (న్యూస్ పల్స్)

అరకు అందాలను చూసేందుకు రెండు కళ్లు చాలవు. పొగమంచుతో ఆకాశమంతా వెండిమబ్బులు దర్శనమిస్తాయి. అక్కడి వాతావరణమంతా ఆహ్లాదకరంగా ఉంటుంది. అరకు, లంబసింగి, వంజంగిలో మంచు మేఘాలను చూస్తుంటే ఆకాశమే దిగివచ్చిందా అన్నట్టు కనిపిస్తోంది. ఇలాంటి అందమైన ప్రాంతంలో కోల్డ్ ఫెస్టివల్ నిర్వహిస్తోంది ఏపీ సర్కార్ .జనవరి 31 నుంచి మూడు రోజులపాటు అరకులో కోల్డ్ ఫెస్టివల్ జరగనుంది. దీనికి సంబంధించి చలి ఉత్సవం పేరుతో పోస్టర్లు విడుదల చేశారు జిల్లా కలెక్టర్, అధికారులు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ అరకు లోయకు చేరుకొని కోల్డ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. దేశంలో ఉన్న గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలను ఉత్సవాల ప్రాంగణంలో ప్రదర్శించేందుకు అనుమతిచ్చారు. స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు స్థలాలను కేటాయించారు. 31న ఈవెంట్‌కు ముందు, మారథాన్, స్పోర్ట్స్ ఈవెంట్‌లు.. పెయింటింగ్, రంగోలిలో పోటీలు కూడా ప్లాన్ చేశారు.చలి ఉత్సవాల్లో భాగంగా పారా గ్లైడింగ్‌ను ఏర్పాటు చేశారు. పర్యాటకులకు పారాగ్లైడింగ్‌తో పాటు అడ్వెంచర్ గేమ్స్‌ను అందుబాటులోకి తెస్తామంటున్నారు అధికారులు. అరకు లోయను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఐటీడీఏ అధికారులు.

# అభాగ్యులకు అండ... జగన్నాథం సంకల్పం...

తిరుపతి:ఏ దిక్కు లేని వారికి దైవమే దిక్కు అంటారు. కానీ తిరుపతి నగరంలో అభాగ్యులకు అనాథలకు తను ఉన్నానంటూ వారికి చేదోడుగా నిలుస్తున్నారు స్థానికంగా ఉంటున్న జగన్నాథం. ఈయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులుగా ఉంటూనే వివిధ వ్యాపారాలు చేస్తుంటారు. తన సంపాదనలో అధిక శాతం దానధర్మాల కోసం వినియోగిస్తుంటారు. ప్రతిరోజు వివిధ ప్రాంతాలలో పశుపక్షాదాలకు ఆహారం అందించడంతోపాటు అనాథలకు అభాగ్యులకు సాయం అందిస్తుంటారు.

# ఓర్వకల్లులో డ్రోన్ సిటీ

కర్నూలు, జనవరి 25, అభివృద్ధిని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు విస్తరించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధమైన పరిశ్రమల్ని ప్రోత్సహిస్తోంది. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల ద్వారా పెట్టుబడుల్ని ఆకర్షించడంతో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించాలని భావిస్తోంది. అందులో భాగంగా.. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీని ప్రతిపాదించింది. ఇప్పటికే.. ఏపీ క్యాబినేట్ ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టులో భారీగా పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానిస్తున్నారు ఏపీ డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ దినేష్ కుమార్. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా.. ఈ ప్రాంతంలో డ్రోన్ పరిశ్రమకు సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల్ని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో డ్రోన్ల తయారీలో ఉన్న అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకు డ్రోన్ సిటీ ఆలోచనను చేసింది. ఆర్థికంగా వెనుకబడిన కర్నూలు జిల్లాలో ఈ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. ఈ డ్రోన్ సిటీలో డ్రోన్లకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట ఉండేలా చర్యలు చేపట్టనున్నట్లు డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ దినేష్ వెల్లడించారు. ఈ సిటీలో డ్రోన్ తయారీ, సేవలు, విడిభాగాల యూనిట్లు అన్నింటిని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈ సిటీలో 40 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపిన దినేష్.. అందుకు తగ్గట్టుగానే విదేశీ పెట్టుబడుల్ని సైతం ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఓర్వకల్లులో అతిపెద్ద కామన్ టెస్టింగ్ ఫెసిలిటీని కల్పించనున్నట్లు తెలిపారుడ్రోన్ల తయారీలో ప్రస్తుతానికి మనకంటే చైనా, బెల్జియం, అమెరికా వంటి దేశాలు చాలా ముందున్నాయి. ఆయా దేశాల కంటే ఎక్కువగా ప్రోత్సహకాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. డ్రోన్ల తయారీకి సంబంధించిన వివిధ విభాగాల్లోని యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి భూములను కేటాయిస్తామని ప్రకటించారు. పరిశ్రమలకు భూములు, ఇతర వసతులతో పాటు మంచి నైపుణ్యాలున్న మానవ వనరుల్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం.. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లోని విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లుగా తెలిపారు.రానున్న కాలంలో డ్రోన్ల పరిశ్రమలో భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు రానుండగా.. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మానుఫ్యాక్చరింగ్ సంస్థల భాగస్వామ్యంతో ఇప్పటికే విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాల్ని ప్రారంభించారు. గతేడాదే.. కర్నూలులోని ఓర్వకల్లులో డ్రోన్ సిటీ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినేట్ ఆమోదముద్ర వేయగా.. డ్రోన్ పాలసీ 2024ను సైతం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ సిటీలో పెట్టుబడుల రూపంలో రూ.1000 కోట్లను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది.దాంతో పాటే.. పెట్టుబడులు పెట్టనున్న సంస్థలకు భారీ స్థాయిలో ప్రోత్సాహకాలు కల్పించనున్నారు. ఆయా సంస్థలకు మూలధన పెట్టుబడి పై రూ.5 కోట్లకు మించకుండా 20 శాతం రాయితీ కల్పించనున్నారు. అలాగే ఆయా సంస్థలకు సరఫరా చేసే విద్యుత్ ధరల్లో భారీగా డిస్కౌంట్ ఇవ్వనున్నారు. యూనిట్ ధరలో రూ.1 రాయితీ రూపంలో ఇవ్వనుండగా.. ఏడాదికి రూ.1 లక్ష మించకుండా రెండేళ్ల పాటు ప్రోత్సాహం అందించనున్నారు. అలాగే.. పూర్తి స్థాయి స్టేట్ జీఎస్టీ మినహాయింపు ఇవ్వనున్నారు. వారికి కేటాయించనున్న భూముల బదలాయింపులో స్టాంపు డ్యూటీని ఉపసంహరించడంతో పాటు లీజు ధరల్లో 50శాతం రాయితీ కల్పించనున్నారు.

# విశాఖలో ఐటీ టవర్

విశాఖపట్టణం, జనవరి 25, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖ ను ఐటీకి కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ నగరం నుంచి ఐటీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని భావిస్తున్నారు. అద్భుతమైన ప్రకృతి సౌందర్యాలతో పాటు భారీగా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఏపీ ఐటీ కారిడార్ గా మార్చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే.. విశాఖలో వాతావరణం కూడా బాగుండడం కలిసొచ్చే అంశం. కాగా.. అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు అనువైనం ప్రదేశంగా విశాఖను చూపిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు తగ్గట్టుగానే ఐటీ కోసం సరికొత్తగా ఐకానిక్ భవనాన్ని సిద్ధం చేస్తోంది.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ లో ఐటీ సంస్థల కోసం హైటెక్ హంగులతో సైబర్ టవర్స్ ను నిర్మించించారు. హైదరాబాద్ చరిత్రలో సైబర్ టవర్స్ ఓ ప్రత్యేక అధ్యయంగా నిలిచిపోతుంది. నగరానికి వచ్చే ఐటీ సంస్థలకు, పూర్తి ఐటీ పరిశ్రమకు గుర్తుగా ఆ భవనం నిలిచిపోయిందంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు సరిగా అలాంటి ఐకానిక్ బిల్డింగ్ నే ఏపీలోని విశాఖలో నిర్మిస్తున్నారు.దావోస్ పర్యటనలో డేటా సెంటర్, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ అభివృద్ధి కేంద్రం, గ్లోబల్ క్యాపబుల్ సెంటర్ వంటివి ఏర్పాటు చేయాలంటూ ఆయా సంస్థలతో చర్చలు జరిపారు. ఆ సంస్థలు రాష్ట్రంలో ఉన్న వసతులు, విస్తరణ అవకాశాల్ని పరిశీలించడంతో పాటు.. ప్రభుత్వం అందించే సదుపాయాలను పరిగణలోకి తీసుకొని పెట్టుబడులు పెడతాయి. అందుకే.. అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేందుకు.. వారికి కావాల్సిన వసతుల్ని సమకూర్చేందుకు.. విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ ఓ ఐకానిక్ భవనాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ భవనం పనులు దాదాపు పూర్తిగాక.. ఫిబ్రవరి మొదటి వారంలో సీఎం చంద్రబాబు



నాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని పలు కంపెనీలను కోరారు. డేటా సెంటర్, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ డెవలప్‌మెంట్ సెంటర్, చిప్ తయారీ కేంద్రం, గ్లోబల్ కేపబులిటీ సెంటర్ వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత సంస్థలతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే ఆయా సంస్థలు ఏపీకి వస్తే.. ఆ సంస్థలు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మౌలిక వసతులను సిద్ధం చేయాల్సి ఉండటంతో అందుకు ఏపీ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. విశాఖ నగరం మధ్యలో సిరిపురం వద్ద షిప్ ఆకారంలో 11 ఫ్లోర్లలో ఈ బిల్డింగ్‌ను నిర్మించారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సదుపాయం ఈ బిల్డింగ్‌లో ఉంది. 6 ఫ్లోర్లలోని 1.65 లక్షల స్క్వేర్ ఫీట్లను ఆఫీస్ స్పేస్‌కు ఉపయోగించనున్నారు. మరో 5 ఫ్లోర్లలోని 1.90 లక్షల స్క్వేర్ ఫీట్ల స్థలాన్ని పార్కింగ్‌కు వాడుకోనున్నారు. అత్యాధునిక సౌకర్యాలు, పార్కింగ్ వసతులతో అందుబాటులోకి తెచ్చిన ఈ భవనాన్ని గాలి, వెలుతురు వచ్చేలా అద్భుతంగా కనిపించేందుకు అద్దాలతో నిర్మించారు. 1.72 ఎకరాల్లో నిర్మించిన ఈ బిల్డింగ్‌కు రూ.87.50 కోట్లు ఖర్చు చేశారు. 5 అంతస్తుల పార్కింగ్‌లో 430 కార్లు, 400 బైక్‌లు పార్క్ చేసే సౌకర్యం ఉంది.ఇక ఈ బిల్డింగ్ అధికారంలోకి వస్తే గ్లోబల్ కేపబులిటీ సెంటర్, డేటా ఇంక్యుబేషన్ సెంటర్లకు వీలుగా విశాలమైన ప్రాంగణాలు ఉన్నాయి. ఈ బిల్డింగ్ మొత్తాన్నీ జీసీసీలకు, మల్టీ నేషనల్ సంస్థలకు కేటాయించాలనే ఆలోచనలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. వెంటనే కార్యకలాపాలు ప్రారంభించి.. యువతకు ఉపాధి కల్పించే పేరు ఉన్న సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం ఎదురుచూస్తోంది. విశాఖ నగరం మధ్యలో ఈ బిల్డింగ్ ఉండటంతో ప్రముఖ సంస్థలు వస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు దావోస్‌లో పర్యటన ముగియడంతో.. దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.సువిశాలమైన ఆఫీస్ స్పేస్ తో పాటు ఏకంగా ఐదు అంతస్తుల్లో కార్ల పార్కింగ్ సౌకర్యంతో ఈ భవనం సిద్ధమవుతోంది. నగరం నడిబొడ్డున నిర్మిస్తున్న ఈ ఐకానిక్ బిల్లింగ్ ను పదకొండు అంతస్తులుగా డిజైన్ చేయగా.. అందులో మొదటి 5 అంతస్తుల్లోని 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కేవలం పార్కింగ్ కోసమే కేటాయించారు. మిగతా ఆరు అంతస్తుల్లోని 1.65 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని ఆఫీస్ స్పేస్ గా అందుబాటులోకి తీసుకురానున్నారు. అత్యాధునిక సౌకర్యాలు, పార్కింగ్ వసతులతో తీర్చిదిద్దిన ఈ భవనంలో.. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా డిజైన్ చేశారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికే ముందుకొచ్చే టెక్ సంస్థలకు ఈ భవనంలోనే ఆఫీస్ స్పేస్ కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సువిశాల ఆఫీస్ స్పేస్ అందుబాటులో ఉండటంతో జిసిసిలకు, బహుళ జాతి సంస్థకు అనువుగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే.. నగరానికి నడిబొడ్డున ఉన్న భవనంలో టెక్ సంస్థల కార్యకలాపాలు మొదలయితే.. విశాఖకు సరికొత్త గుర్తింపు వస్తుందని ప్రభుత్వం భావిస్తుంది.

## త్వరలోనే రాజమహేంద్రవరంలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామన్న మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం: , జనవరి 25,

రాబోయే రోజుల్లో రాజమహేంద్రవరాన్ని క్రీడాపరంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం నేషనల్ హైవే సమీపంలోని ఎస్వీ గ్రౌండ్లోని గ్లాడియేటర్ క్రికెట్ క్లబ్ లో లెజెండ్స్ కప్-2025 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎప్పుడూ రాజకీయ ప్రసంగాలతో, ప్రజలను కలుస్తూ బిజీ బిజీగా గడిపే మంత్రి దుర్గేష్ ఇవాళ క్రికెట్ బ్యాట్ చేతపట్టి కాసేపు యువతను, క్రీడాకారులను అలరించారు.తనదైన శైలిలో క్రికెట్ ఆడి పలువురిని ఆకర్షించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు రాజకీయ చిత్తశుద్ధి కావాలన్న మంత్రి దుర్గేష్ గతంలో రాజకీయ నాయకులకు సరైన చిత్తశుద్ధి లేకపోవడం వల్ల అద్భుతమైన ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారులకు ప్రాక్టీస్ చేసేందుకు అనువైన స్థలం కేటాయించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రంగా రాజమహేంద్రవరం ఉండటంతో క్రీడా సౌకర్యాలను కల్పించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రాజమండ్రి రూరల్, అర్బన్ స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రిగా తాను, కలెక్టర్, ఎస్పీలు అంతా టీమ్ గా ఏర్పడి యుద్ధప్రాతిపదికన రాజమహేంద్రవరంలో క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు.క్రీడల పట్ల మక్కువ కలిగిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తోన్నారన్నారు. ఇప్పటికే రూపకల్పన జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి అలవడుతుందన్నారు.క్రీడాస్ఫూర్తి ద్వారా విద్యార్థులు తమ నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా అధిగమించగలరని వివరించారు.క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు.

నిరంతరం క్రీడా టోర్నమెంట్ లు నిర్వహిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అభినందించారు. టోర్నమెంట్ లు ఏర్పాటు చేయడానికి డబ్బు ప్రధానం కాదని, చిత్తుశుద్ధి, సంకల్పబలం ముఖ్య కారణమని మంత్రి అన్నారు. 40 ఏళ్లు దాటిన వాళ్లకు సైతం దేహధారుడ్యాన్ని కాపాడుకుంటూ క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించడం వీరి ప్రత్యేకత అన్నారు. చదువుతో పాటు క్రీడాకారిణిగా అద్భుతమైన భవిష్యత్ ను ఆశిస్తూ ఆత్మవిశ్వాసంతో 10వ తరగతి చదువుతున్న అమ్మాయి క్రికెట్ లో తన భవిష్యత్ వెతుక్కోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని మంత్రి అభినందించారు.

కళలు, సంస్కృతి, సాంప్రదాయాల్లో రాజమహేంద్రవరానికి ఎంత పేరుందో అంతే స్థాయిలో క్రీడలకు సైతం రాజమహేంద్రవారానికి పేరుందన్నారు.. ఒక్క క్రికెట్ అనే కాదు అనేక క్రీడల్లో ఇక్కడి వారు రాణించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రత్యేకించి ఇక్కడే పుట్టి రాణించిన పుట్ బాల్ క్రీడాకారుడు నింబస్, సుంకర భాస్కరరావు, చాముండేశ్వరి రాజా, భాస్కర్ నాథ్,ఆదిశేషు, అంతేగాక బాస్కెట్ బాల్ లో సైతం పలువురు రాణించారని గుర్తుచేశారు.ఎంతో మంది యువక్రీడాకారులను తయారుచేసి భారత క్రికెట్ ఔన్నత్యాన్ని పెంపొందించేందుకు అహర్నిశలు కృషి చేసిన క్రీడాకారులు ఎమ్మెస్కే ప్రసాద్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు, ఆర్య కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చల్లాశంకర్ రావు, అడిషనల్ ఎస్పీ, నిర్వాహకులు బాలాజీ, మురళీకృష్ణ, శ్రీనివాస్ చౌదరి, మాజీ రంజీట్రోఫీ ప్లేయర్ రమణ కిషోర్, కొండవీటి ప్రభాకర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి కలెక్టరేట్ ముందు ఉద్రిక్తత

యాదాద్రి జనవరి 25, (న్యూస్ పల్స్)

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. రీజినల్ రింగ్ రోడ్డు లో భాగంగా భూములు కోల్పోతున్న బాధితులు అంతా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ముందు ధర్నా ఏర్పాటు చేశారు. ఈ ధర్నాకు ఆయా రాజకీయ పార్టీల కీలక నాయకులను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో..బీజేపీ ఓబిసి జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వందల మంది నాయకులు కార్యకర్తలు కలెక్టరేట్ దగ్గర ధర్నాకు ప్రయత్నించారు. ఇదే సమయంలో మరోవైపు.. ఃఖీూ నాయకులు కార్యకర్తలు కలెక్టరేట్ కార్యాలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు బీఆర్ఎస్ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

## రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి..

న్యూఢిల్లీవైకాపా ఎంపి విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సభ్యత్వానికి శనివారం రాజీనామా చేసారు. నా రాజీనామాను ఉపరాష్ట్రపతి ఆమోదించారు. పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా.. జగన్తో అన్నీ మాట్లాడాకే రాజీనామా చేశా. భవిష్యత్లో రాజకీయాల గురించి మాట్లాడను. నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. అప్రూవర్గా మారలేదు. వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు. కాకినాడ పోర్ట్ వ్యవహారంలో నాకు సంబంధం లేదు. నేను దేవుడిని నమ్మాను.. నమ్మక ద్రోహం చేయను.. నాలాంటి వాళ్లు వెయ్యి మంది పోయినా జగన్కు ప్రజాధరణ తగ్గదు.

# అమరావతిలో 38వేల కోట్ల పనులు...

గుంటూరు, జనవరి 25,

రాజధాని నిర్మాణ పనులు ఫిబ్రవరి నుంచి వేగం పుంజుకుంటాయని మంత్రి నారాయణ వివరించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఎదురైన న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకుంటూ అమరావతి నిర్మాణానికి అడుగులు వేస్తున్నామని చెప్పారు.

రాజధానిలోని నేలపాడులో జరుగుతున్న పనులను మంత్రి నారాయణ పరిశీలించారు...నేలపాడు సమీపంలో 2019 కు



ముందే పనులు ప్రారంభమైన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు, వీటిలో జీఏడీ టవర్ తో పాటు మరో నాలుగు టవర్లు,హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ ల వద్ద ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు.ఐదు టవర్లతో పాటు,హైకోర్టు పునాదులు నీటిలో మునిగి ఉండటంతో కొద్ది రోజులుగా ఆ నీటిని బయటికి తోడివేసే పనులు జరుగుతున్నాయి. 2015 జనవరి ఒకటో తేదీన రాజధాని కోసం ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ జారీచేయగా కేవలం 58 రోజుల్లోనే మొత్తం 34 వేల ఎకరాల భూమిని రైతులు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వానికి అప్పగించారని నారాయణ గుర్తు చేశారు.రైతులు భూములిచ్చి ఎంతో త్యాగం చేశారని ప్రపంచంలోనే టాప్ 5 నగరాల్లో రాజధాని ఉండాలని పనులు ప్రారంభించినట్టు చెప్పారు.అమరావతిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలో నిర్మించే అసెంబ్లీ,అడ్మినిస్ట్రేటివ్ టవర్లు,హైకోర్టు భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మించాలని నిర్ణయించామని మొత్తం కోటీ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనాలు నిర్మించేలా ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు.సచివాలయ అధికారులతో పాటు హెచ్ వోడీ అధికారులు అందరూ ఒకేచోట ఉండేల జీఏడీ టవర్ తో పాటు మరో నాలుగు టవర్లు డిజైన్లు చేశారు.జీఏడీ టవర్ ను 48 అంతస్థులతో 17 లక్షల 3వేల 433 చదరపు అడుగుల విస్తీర్ణంలోనూ, టవర్ 1,టవర్ 2 లను 40 అంతస్తులతో 28.41 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో,టవర్ 3,టవర్ 4 లను 40 అంతస్థుల్లో 23 లక్షల 42 వేల 956 చదరపు అడుగుల్లో నిర్మించేలా డిజైన్ చేసినట్టు తెలిపారు.ఇక హైకోర్టును 8 అంతస్థుల్లో 20.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అసెంబ్లీని 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 250 మీటర్ల ఎత్తులో వ్యూపాయింట్ వచ్చేలా డిజైన్ చేసినట్టు వివరించారు.అసెంబ్లీ లేని రోజుల్లో టూరిజం ప్రాంతంగా ఉండేలా పక్కా ప్లానింగ్ తో డిజైన్ చేశారని ఈ డిజైన్ల ప్రక్రియ కూడా పూర్తయిందని ...నిర్మాణాలకు సంబంధించి పనులు కూడా ప్రారంభించినట్టు చెప్పారు.వీటితో పాటు మరో కోటీ 24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధికారులు,ప్రజాప్రతినిధులు,ఉద్యోగులకు సంబంధించిన 4053 అపార్ట్ మెంట్ ల నిర్మాణం కూడా గతంలోనే ప్రారంభించినట్టు తెలిపారు.వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత టీడీపీ మీద కక్షతో ఈ నిర్మాణాలన్నీ నిలిపివేసిందని మంత్రి నారాయణ ఆరోపించారు...ఐకానిక్ భవనాల పునాదులు నీటిలోనే ఏళ్లతరబడి ఉండిపోవడంతో ఐఐటీ నిపుణల నివేదిక ఆధారంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం అస్తవ్యస్థ పాలనతో అమరావతికి అనేక న్యాయసమస్యలు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యల పరిష్కారం చేసి ముందుకెళ్తున్నామన్నారు...సీఎం చంద్రబాబు అమరావతిలో పర్యటించే నాటికి ఇదంతా అడవిగా ఉందని....వెంటనే జంగిల్ క్లియరెన్స్ చేయాలని సీఎం తనను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.తనకు రెండోసారి కూడా మున్సిపల్ శాఖ మంత్రి బాధ్యతలు అప్పగించి అమరావతి నిర్మాణంపై కీలక ఆదేశాలు ఇచ్చారని అన్నారు...న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కమిటీలు వేసి ముందుకెళ్లామన్నారు...రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రెండు విడతల కౌలు నిధులను కూడా జమచేశామన్నారు.ఇప్పటివరకూ అమరావతి నిర్మాణం కోసం 38వేల 571 కోట్ల విలువైన 40 పనులకు టెండర్లు పిలిచామని ఈ నెలాఖరునాటికి అన్ని పనులకు టెండర్లను పిలిచి ఫిబ్రవరి రెండో వారం నుంచి నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తామని మరోసారి స్పష్టం చేసారు.

## అమీన్ పూర్ లో సైబర్ నేరాల అవగాహన సదస్సు

సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో సైబర్ సెక్యూరిటీ అవగాహన ,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దొంగతనాల నివారణలపై అవగాహన సదస్సు చేపట్టారు.

సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డీఎస్పీ రవీందర్ రెడ్డి పాల్గొని ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ యువతరం డ్రగ్స్ వైపు వెళ్లకుండా తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. మైనర్ లకు మోటార్ వాహనాలు ఇవ్వొద్దు, ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలు అధికమవుతున్నాయి, అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, బాగా చదువుకున్న వాళ్లే అధికంగా మోసపోతున్నారన్నారు. కోవిడ్ తరువాత ఆర్థిక వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయని, పాసీవ్ ఇన్ కం వంటి కాన్సెప్ట్స్ వచ్చాయని, ట్రెడింగ్ యాప్ లతో చాలామంది మోసపోతున్నారని చెప్పారు. డబ్బులు ఊరికే రావు, పైసలపై ఉన్న ఆశను ఎరగా వేసి సైబర్ నేరగాళ్లు సాఫ్ట్వేర్ ఉద్యోగులను లక్ష్యంగా వలవేస్తున్నారన్నారుడిజిటల్ అరెస్టు అనేది ఉండదు. అజ్ఞాతవ్యక్తులు ఫోన్లు చేసి భయపెడితే పోలీసులను సంప్రదించాలన్నారు.

## ఈరోజుతో ముగియనున్న మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు

వనపర్తిఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనీ అబాసు పాలు అయింది. ఒకడు చెరువు కట్ట తవ్వితే, మరొకడు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటాడు, ఒకడు మట్టి, అక్రమ ఇసుక అమ్మితే, మరొకడు మున్సిపల్ పార్కులు, పాత ఆస్తులను అమ్ముకుంటాడు, ఒకడు ప్రజలు కట్టిన టాక్సీ సొమ్మును మింగితే, మరొకడు మున్సిపల్ కాంట్రాక్ట్ లేబర్ లతో కమిషన్లు మింగుతాడు, ఒకడు చెట్లు కొట్టి అమ్ముకుంటే, మరొకడు అక్రమ పర్మిషన్లు ఇప్పించి దండుకున్నారు. ఇలా మున్సిపాలిటీలో 8 మంది అత్యంత అవినీతిపరులుగా, మరొక ఎనిమిది మంది వారికి సహాయకులుగా ఉన్నారు. మిగతావారు కొద్దిమంది మంచిగా సేవ చేశారు, కొద్ది మంది చేతకాక ఊరుకున్నారు. మంచివారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము,

# ఆ ముగ్గురు అలా అయిపోయేరేం

గుంటూరు, జనవరి 25, (న్యూస్ పల్స్)

పాపం.. అధికారంలో లేనప్పుడే ఈ బ్యాచ్ హవా పార్టీలో మామూలుగా లేదు. కానీ ఇప్పుడు కేంద్రంలో, ఏపీలో అధికారంలో ఉన్నప్పటికీ పట్టించుకునే వారే లేరు. పూర్తిగా పాత బ్యాచ్ ను పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. 2014 రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి 2024 వరకూ సోము వీర్రాజు బ్యాచ్ హవా బీజేపీలో ఒక మాదిరిగా ఉండేది. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు సోము వీర్రాజు ఎమ్మెల్సీ అయ్యారు. తర్వాత కన్నా లక్ష్మీనారాయణను తప్పించి బీజేపీ అధ్యక్ష పదవిని తాను చేపట్టారు. కానీ ఇప్పుడో అస్సలు సోము వీర్రాజు అనే వ్యక్తి ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థితులు ఏపీ బీజేపీలో నెలకొన్నాయి. పార్టీ పదవులతో పాటు ప్రభుత్వ పదవులు కూడా కనుచూపు మేరలో వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.నాడు కీలకభూమిక పోషించి... సోము వీర్రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, జీవీఎల్ నరసింహరావు వంటి వారు నాడు ఏపీ బీజేపీలో కీలక భూమిక పోషించారు. అయితే వీరికి వైసీపీ ముద్ర పడింది. నాడు కూటమి ఏర్పాటు కాకుండా అడ్డుపడటానికి కూడా వీరు ప్రయత్నించారన్న ఆరోపణలున్నాయి. చంద్రబాబు పై ఆగ్రహావేశాలు... వైఎస్ జగన్ పై సాఫ్ట్ కార్నర్ తో వెళుతుండటంతో వారికి సహజంగానే ఆ ముద్ర పడింది. ఆ ముద్ర నుంచి బయటపడేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. భవిష్యత్ లోనూ వస్తాయన్న ఆశలే?దు. నమ్మకం లేదు. తమ స్థానాలను కొందరు హైజాక్ చేసుకుని వెళుతున్నారన్న సత్యాన్ని వారు గ్రహించినట్లే కనపడుతుంది. అందుకే సైలెంట్ గా ఉండిపోతూ కలసి వచ్చే కాలం కోసం ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలవుతుంది. అయితే ఇప్పటి వరకూ భర్తీ అయిన పోస్టుల్లో వీరితో పాటు వీరి వర్గానికి చెందిన వారికి ఎవరికీ ప్రాధాన్యత దక్కలేదు. చంద్రబాబు అవసరం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అవసరం కావడంతో ఆయనకు వ్యతిరేకంగా ఉన్న వారిని సహజంగా కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకోదు. ఎందుకంటే గత ఐదేళ్ల పాటు చంద్రబాబు పై ఒంటికాలు మీద లేచి వాళ్లందరినీ ఇప్పుడు పరోక్షంగా చంద్రబాబు అణిచివేస్తున్నారన్న టాక్ బీజేపీ వర్గాల్లో బలంగా వినిపిస్తుంది. ఏపీలో బీజేపీ ఒంటరిగా బలోపేతం అయ్యే అవకాశాలు లేవని గ్రహించిన కేంద్ర నాయకత్వం కూడా ఎన్నో కొన్ని సీట్లు కూటమితో కలసి వెళితేనే బెటర్ అన్న నిర్ణయానికి వచ్చినట్లుంద పవన్ కల్యాణ్. పార్టీ నేతలకంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంటేనే ఎక్కువ గురి. అందుకే పవన్ కల్యాణ్ పైనే ఎక్కువ ఆధారపడి బీజేపీ తన ప్రయాణాన్ని ఏపీలో సాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతే తప్ప ఈ అవుట్ డేటెడ్ లీడర్లను మళ్లీ అందలం ఎక్కించాలని ఎంత మాత్రం అనుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నాలుగేళ్లలో ఈ బ్యాచ్ కు మాత్రం ఎలాంటి అవకాశాలు దక్కే ఛాన్స్ కనిపించడం లేదు. దీంతో వీరు వచ్చే ఎన్నికల వరకూ వెయిట్ చేసి రెచ్చిపోవాలా? లేక మౌనంగా ఉండాలా? అన్నది రిజల్ట్ తర్వాత మాత్రమే డిసైడ్ అవుతుంది. కానీ ఈనాలుగేళ్లలో మాత్రం వీరికి ప్రాధాన్యత దక్కే అవకాశం లేదనే ప్రస్తుత పరిస్థితులు కనిపిస్తున్నాయనడంలో సందేహం లేదు.

======================

# అరకులో పాస్ పోర్ట్ సేవా కేంద్రం

విశాఖపట్టణం, జనవరి 25,

పీలోని ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని గిరిజనులకు శుభవార్త వచ్చేసింది. అరకు కేంద్రంగా పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభమైంది. ఫలితంగా ప్రతి రోజూ 40 నుంచి 50 మధ్య స్లాట్‌లు అందుబాటులోకి వచ్చాయి. నేటి నుంచే పాస్‌పోర్ట్ కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కూడా అధికారులు కల్పించారు.ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం? అరకు లోయలోని బ్రాంచి పోస్టాఫీస్ ఆవరణలో ఉంది. ఈ కేంద్రం ఏర్పాటుతో ఏజెన్సీ ఏరియాలో పాస్ పోర్టు సేవలు కూడా అందుబాటులోకి వచ్చినట్లు అయింది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అల్లూరి జిల్లా వాసులు గతంలో పాస్‌పోర్టు కావాలంటే దాదాపు 120 కిలోమీటర్ల దూరంలోని విశాఖపట్నం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. అయితే తాజాగా అరకు కేంద్రంగా పాస్ పోర్టు కేంద్రం రావటంతో ఏజెన్సీ వాసులకు కష్టాలు తప్పినట్లు అయింది.పాస్ పోర్టు కోసం దరఖాస్తు ఇలా?

పాస్ట్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకునే వాళ్లు ష్ట్రబిబిజూ:// లిలిలి.జూజీబబజూనీతీబితినిటతిజీ.ఇనీఎ/ వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ చేసుకోవచ్చు. ప్రాసెస్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా? బ్యాక్ గ్రౌండ్ వెరిఫికేషన్ ఉంటుంది. స్థానిక పోలీసులు వెరిఫికేషన్ చేసి క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. అన్ని అర్హతలు ఉంటే పాస్ పోర్టు మంజూరు అవుతుంది. విదేశీ ప్రయాణాలకు పాస్ పోర్టు తప్పనిసరి.

ఇక అత్యవసర పరిస్థితుల్లో అతి తక్కువ సమయంలో పాస్ పోర్ట్ పొందేందుకు... తత్కాల్ పాస్ పోర్ట్ విధానం ఉపయోగపడుతుంది. తత్కాల్ పాస్ పోర్టును ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. అన్ని డాక్యుమెంట్స్ సరిగ్గా ఉంటే ఇంటర్వ్యూ అయిన వారం రోజుల్లో పాస్ పోర్ట్ ఇంటికి వచ్చేస్తుంది.

దరఖాస్తు ప్రాసెస్?.

1 : తత్కాల్ పాస్‌పోర్ట్ ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవడం లేదా ఇప్పటికే ఉన్న పాస్‌పోర్ట్‌ను పునరుద్ధరించడం కోసం ఈ ప్రక్రియ ఉపయోగపడుతుంది. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని, ఫీజులు చెల్లించాలి. వ్యక్తిగత ఇంటర్వ్యూ కోసం అపాయింట్‌మెంట్ తీసుకోవాలి.

2 : హోంపేజీలో న్యూ యూజర్ రిజిస్ట్రేషన్ పై క్లిక్ చేసి



దరఖాస్తుదారుడి వివరాలు, ఈ-మెయిల్ ఐడీతో నమోదు చేసుకోండి.

3 : రిజిస్ట్రేషన్ తర్వాత పాస్‌పోర్ట్ పోర్టల్‌కు లాగిన్ అవ్వాలి. హోమ్‌పేజీలో ' డౌన్‌లోడ్ ఇ-ఫారమ్ ' పై క్లిక్ చేసి అనంతరం 'ఫ్రెష్ పాస్‌పోర్ట్ ' ఆప్షన్ ఎంచుకోండి

4 : ఆ తర్వాత మోడ్‌లో ' తత్కాల్' ఎంచుకోండి.

5 : డౌన్‌లోడ్ చేసిన ఈ-ఫారమ్‌లో వివరాలు నమోదు చేయాలి. వ్యాలిడేట్ చేసి, సేవ్ చేయండి. అనంతరం చీఓఒ ఫైల్ జనరేట్ అవుతుంది.

6 : ఆ తర్వాత 'అప్‌లోడ్ ఈ-ఫారమ్' ఆప్షన్ కు వెళ్లి చీఓఒ ఫైల్‌ను అప్‌లోడ్ చేయండి.

7 : పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అపాయింట్‌మెంట్ తీసుకోవడానికి 'పే అండ్ షెడ్యూల్ అపాయింట్‌మెంట్ ' ఆప్షన్ పై క్లిక్ చేయండి.

8 : పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని ఎంచుకుని అపాయింట్మెంట్‌ను బుక్ చేసుకోండి. అనంతరం ఫీజు చెల్లించండి.

9 : అప్లికేషన్ రిఫరెన్స్ నంబర్ లేదా అపాయింట్‌మెంట్ నంబర్ ఉన్న అప్లికేషన్ రసీదు జనరేట్ అవుతుంది. దానిని ప్రింట్ తీసుకోండి.

10 : ప్రింటెడ్ అప్లికేషన్ ఫారమ్, ఒరిజినల్ డాక్యుమెంట్‌లతో పాస్ పోర్ట్ సేవా కేంద్రంలో ఇంటర్వ్యూకు హాజరవ్వండి.

=======================

## కలెక్టరేట్ దగ్గర టెంట్లు, కుర్చీల తొలగింపు

యాదాద్రి

భువనగిరి కలెక్టర్ వద్ద ట్రిపుల్ ఆర్ రైతుల మహా ధర్నా కోసం ఏర్పాటు చేసిన టెంట్లును, కుర్చీలను పోలీసులు తొలగించారు. కలెక్టరేట్ గేటు ఎదుట బారికేడ్లుఏర్పాటు చేసారు.పోలీసులు భారీగా మోహరించారు. ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ధర్నాకు దరఖాస్తు చేసుకుంది. దానికి పోలీసులు అనుమతి నిరాకరించారు. గతంలో రెండు సార్లు భూ భూ నిర్వాసితులకు కలెక్టరేట్ ఎదుట ధర్నాకు అవకాశం ఇచ్చారు. ఆ రెండుసార్లు ఘర్షణలు చోటు చేసుకోవడంతో తాజా ధర్నాకు అనుమతి నిరాకరించారు.

## డబుల్ బెడ్ రూమ్ ల మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మ సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మౌలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని, చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదా యం వద్ద లబ్ధిదారులకు అవసరమైన విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, డ్రైయినేజ్ పనులు వేగవంతం గా పూర్తి కావాలని, మార్చి మొదటి వారం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారుల కు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 5000 చేసిన రేల కుమార్ స్వామి.

కమాన్ పూర్ జనవరి 25,

మృతుని కుటుంబానికి 5000 రూపాయలను ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా శనివారం రేండ్ల కుమార స్వామి అందజేశారు.

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ నివాసి శతాధిక 106 సంవత్సరాల వృద్ధుడు (మేదరి) ఎనమనగండ్ల రాములు శుక్రవారం రాత్రి పరమపదించారని తెలియగానే రేండ్ల శారద కుమారస్వామి వారి పార్థివదేహానికి పూలమాలవేసి సంతాపం తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మన ఊరిలో చేసిన సేవలు అమోఘం. వారి జీవితం నుండి చాలా నేర్చుకోవలసిన విషయాలు ఉన్నాయి, వారికున్న దేవుని పట్ల భక్తి భావం, రామాయణ, మహాభారత, భాగవతం సంబంధించిన విషయాలలో, మన సంప్రదాయాల విషయంలో, జానపదం, పాటలలో వారికున్న జ్ఞానం అమోఘం అని కొనియాడుతూ వారి కుటుంబ సభ్యులకి అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నీ ప్రార్ధించారు

## బీడీ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## టేకుమల సమ్మయ్యఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి

చొప్పదండి జనవరి 25,

తెలంగాణ రాష్ట్రంలోని బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఈ నెల 30 ,31 తేదీల్లో రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని మహాసభల" వాల్ పోస్టర్" ను కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని బీడీ కార్మికులకు కనీసం వేతనాల జీవో అమలు చేయాలని దేశవ్యాప్తంగా అనేక రకమైన వేతనం ఇవ్వాలని బీడీ పరిశ్రమపై జీఎస్టీని రద్దు చేయాలని కార్మికులకు నెలకు 26 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.మంచి నాణ్యమైన బీడీ ఆకును సరఫరా చేయాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద బీడీ కార్మికులకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని అన్నారు.ఈపీఎఫ్ సంస్థలు బీడీ కార్మికులు రాజీనామా చేసిన అనంతరం కనీసం పెన్షన్ నెలకు 6000 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా ఆసుపత్రికి అధిక నిధులు కేటాయించి కార్మికులకు మెరుగైన వైద్య మెరుగైన వైద్య సౌకర్యం అందించి అన్ని టెస్టులు ప్రభుత్వమే చేయాలని కార్మికుల ప్రసూతికి ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరారు. వారి పిల్లలకు స్కాలర్షిప్ సంక్షేమ పథకాలు అందించే విధంగా ఉండాలని కార్మికులు పనిచేస్తున్నారని పనిచేసిన కూలీ డబ్బులు బ్యాంకు ఖాతాలో కాకుండా నేరుగా కంపెనీ ద్వారా చేతికి అందించాలని సూచించారు. దీనితోపాటు ప్రతి జిల్లా కేంద్రంలో బీడీ కార్మికుల కోసం ప్రత్యేక హాస్పిటల్ కట్టించి వైద్య సౌకర్యం అందించాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కార్మికులకు 2016 నుండి 4016 రూపాయలు పెంచి పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోచారం మున్సిపాలిటీలో హైడ్రా కూల్చివేతలు

## ఊపిరి పీల్చుకున్న దివ్యనగర్ లేఔట్ ప్లాట్ ఓనర్లు

## ఆనందం వ్యక్తం చేసిన పరిసర కాలనీల నివాసితులు..

రంగారెడ్డి జనవరి 25,

రంగారెడ్డి జిల్లా పోచారం మున్సిపాలిటీలో శనివారం హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. పలు కాలనీలకు, నివాస ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం లేకుండా నిర్మించిన దివ్యనగర్ లే ఔట్ చుట్టూ ఉన్న ప్రహరీ తొలగించారు. దివ్యనగర్ లే ఔట్ చుట్టూ అక్రమంగా ప్రహరీని నిర్మించి.. గేటు పెట్టి తమను అనుమతించడంలేదంటూ నల్ల మల్లారెడ్డిపై ప్లాట్ల యజమానుల ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో జనవరి 8వ తేదీన క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దివ్యనగర్ లేఔట్లోంచి తమ నివాసాలకు, పక్కనే ఉన్న ఇతర లే ఔట్లకు ఉన్న దారులను మూసేసి ఇబ్బందులు పెడుతున్నారంటూ నల్లమల్లారెడ్డిపై పలు కాలనీవాసులు ఫిర్యాదులు చేసారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో 23వ తేదీన హైడ్రా ప్రధాన కార్యాలయంలో ఇరు పక్షాలతో చర్చించారు హైడ్రా కమిషనర్. దారులు మూసేయడమే కాకుండా.. ఆ లే ఔట్లలోని తమ ప్లాట్లు అమ్ముకోలేని పరిస్థితి ఉందంటూ పలువురు ఆవేదన. ఒక వేళ అమ్మినా ఆయన సమక్షంలో అమ్మకాలు జరగాలని ఇందుకు రూ. 50 వేలు చెల్లించాలని ఫిర్యాదు లో లేఔట్ డెవలప్మెంట్ ఛార్జీల పేరిట డబ్బులు వసూలు చేసి.. మురుగునీటి వ్యవస్థ, రహదారులు నిర్మించకుండా.. లే ఔట్ చుట్టూ భారీ ప్రహరీ నిర్మించి.. గేట్లు పెట్టి తమను కూడా అనుమతించడంలేదని.. ఇదే విషయాన్ని నిలదీస్తే తమను కొట్టారంటూ నల్లమల్లారెడ్డి సమక్షంలోనే కమిషనర్కు ఫిర్యాదు చేసారు. × తమ ప్లాట్ను తామే చూడాలన్నా, వేరే వాళ్లకు చూపాలన్నా.. అనుమతి ఉండదని.. ఆయన నిర్దేశించిన సమయంలోనే రావాల్సి ఉంటుందని.. గేటు దగ్గర ఎంట్రీ పుస్తకంలో వివరాలన్నీ రాస్తే.. అనుమతించాలా లేదా అనే విషయాన్ని నల్లమల్లారెడ్డి నిర్ణయిస్తారని.. అప్పుడే తమకు ఎంట్రీ ఉంటుందని



పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఏమాత్రం వారిని ప్రశ్నించినా అక్కడివారు తమను కొట్టి పంపేస్తారని ఆరోపించారు.

సింగరేణి కంపెనీలో ఉద్యోగాలు చేసి ప్లాట్లు కొంటే అవసరాలకు తమవి తాము అమ్ముకునేందుకు కూడా అవకాశంలేకుండా చేశారు అని ఆరోపించారు. నల్లమల్లారెడ్డిపై ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు.

ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత ప్రహరీ నిర్మాణానికి అనుమతులు లేవంటూ నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ప్రహరీ కూల్చివేతకు కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ ఆదేశాలమేరకు అధికారులు శనివారం కూల్చివేతలు చేపట్టారు. ప్రహరీ కూల్చివేతతో దివ్యనగర్ లేఔట్ ప్లాట్ యజమానులు, ఆ పరిసర ప్రాంతాల్లోని ఇతర లే ఔట్ నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. దివ్యనగర్ లేఔట్ చుట్టూ ఉన్న ప్రహరీ కూల్చివేతతో మార్గం సుగమం అయిన కాలనీలు..ఏకశిలా లే ఔట్, వెంకటాద్రి టౌన్షిప్, సుప్రభాత్ వెంచర్ -1 , మహేశ్వరి కాలనీ, కచ్చవాణి సింగారం, ఏకశిలా - పీర్జాదిగూడ రోడ్డు, బాలాజీనగర్, సుప్రభాత్ వెంచర్ -4 , వీజీహెచ్ కాలనీ, ప్రతాప్ సింగారం రోడ్డు, సుప్రభాత్ వెంచర్ -2, 3, సాయిప్రియ, మేడిపల్లి, పర్వతపురం, చెన్నారెడ్డి కాలనీ, హిల్స్ వ్యూ కాలనీ, ముత్తెల్లిగూడ.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి- అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి

రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో ఆర్.టి.ఓ టి.రంగా రావు తో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి కూడా మార్గదర్శకాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణిం చే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం చాలా ముఖ్యమ ని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణి వీడాలని అన్నారు. ప్రతి సంవత్సరం దేశంలో జరిగే లక్షా 70 వేల ప్రమాదాలలో లక్షా 30 వేల ప్రమాదాలు రొడ్డు భద్రత ప్రమాణాలు పాటించ డం వల్ల నివారించ వచ్చని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్టవ శాత్తు ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు. రోడ్డు పై ప్రమాదాలు క్షణ కాలంలో జరుగుతాయని, వీటిలో చనిపోయే వారిలో 75 శాతం పైగా



కుటుంబ పోషకులే ఉంటున్నారని, మన నిర్లక్ష్యం వల్ల మన కుటుంబాలు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాల పాటించాలని అన్నారు. రోడ్డు పై మనం బాధ్యతతో వ్యవహ రించాలని అన్నారు. టి జంక్షన్ దగ్గర ఊర్లలో నుంచి మెయిన్ రోడ్డు కు వచ్చే సమయంలో ఒకటి రెండు సార్లు రొడ్డుకు ఇరు వైపులా చూసుకోవాలని, ఇతర వాహనాలనం ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య మండల విద్యాధికారి .ఏ. రాజయ్య

కమాన్ పూర్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వాసాల శ్రీవాణి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు వాసాల శ్రీలత-శ్రీనివాస్ దంపతులు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు మరియు పెన్నులు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎంఈఓ రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రేపు ప్రభుత్వం నుండి ఎలాంటి ఉద్యోగాలు గాని ఉపాధి వచ్చిన మొదటి ప్రాధాన్యత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకే ఉంటుందని అలాగే ప్రభుత్వం అన్ని విధాల విద్యార్థులకు సౌకర్యాలు కలిగించిందని కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని అన్నారు

ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో



[illegible]

పుట్టినరోజు సందర్భంగా మొదటి విడతగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు దాతలైన వాసాల శ్రీలత-శ్రీనివాస్ దంపతులచే అందించడం జరిగిందని వారికి ప్రత్యేక అభినందనలు ఇది సుల్తానాబాద్ మండలం లో ఉన్న ప్రతి గురుకుల మరియు హైస్కూల్లో దాతల సహకారంతోటి పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాసాల శ్రీనివాస్ పదో తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతిని అందిస్తానని ప్రకటించారు

ఈ కార్యక్రమంలో.. జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అమ్మిరి శెట్టి శారద మాట్లాడుతూ భావితరాలకు మీరే పునాదిరాళ్లని మేము విద్యను మీకు అందిస్తున్నామని దాన్ని అన్ని విధాల సద్వినియోగం చేసుకొని మంచి ఉన్నత స్థానంలో ఉండాలని ఇప్పుడు మీరు ఎలా అయితే ఈ ప్యాడ్స్ స్వీకరించారో రానున్న రోజుల్లో మీరు అలా ఇచ్చేస్తాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు

అలాగే సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న మూడు హైస్కూల్లో దాదాపు 140 మంది విద్యార్థులకు పరీక్ష ప్లాట్స్ మరియు పెన్నులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం - అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2025వ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరిం చే నాయకులను ఎన్నుకోవా లని తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని కలెక్టర్ అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

==========================

## ప్రజాస్వామ్యంలో ఎంతో అమూల్యమైనది ఓటు హక్కు -మంథని ఆర్డీవో సురేష్

మంథని జనవరి 25, (న్యూస్ పల్స్)

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదని అందరూ దాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని మంథని ఆర్డీవో సురేష్ సూచించారు.

శనివారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపల్ శ్రీనాథ్ అధ్యక్షతన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రశాంతమైన వాతావరణంలో అధికార మార్పిడి జరుగుతుందని అయన వివరించారు. 2011 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు నిర్వహించబడుతున్నాయని ఆయన గుర్తు చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశాంస పత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని తాసిల్దార్ రాజయ్య, డిప్యూటీ తాసిల్దార్ గిరి, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రాంబాబు, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, గురుకుల పాఠశాల/కళాశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే పురం డివిజన్ కు ఆర్టీసీ బస్సులు మంత్రి పొన్నం

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లో సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్స్ కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషితో ప్రభుత్వం ఎస్డీఎఫ్ నిధులు రూ. 10 కోట్లు కేటాయించిందన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ నాయకులు సహా ఆర్కేపురం కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ

నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్ ప్రాంతంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కే.వి. విద్యుత్ సబ్ స్టేషన్ కు రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శనివారం ప్రారంభోత్సవం చేసారు

## సోదరికి కేసీఆర్ నివాళులు

హైదరాబాద్

దివంగతులైన తన అక్క చీటి సకులమ్మ పార్థివ దేహానికి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ శనివారం శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. శోక తప్తులైన ఆమె కుటుంబ సభ్యులను బంధువులను ఓదార్చారు.

## తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదగా ఎల్.వై.ఎఫ్ చిత్ర టీజర్ లాంచ్

శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా నటిస్తూ మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్లపై కిషోర్ రాటి, మహేష్ రాటి, ఏ రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. ఎస్పీ చరణ్, ప్రవీణ్, భద్రం, నవాబ్ షా, షకలక శంకర్, రవిబాబు, రియా, సంధ్య తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కథ తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ చిత్ర టీజర్ విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.... "శ్రీహర్ష, కషిక కపూర్ యువ జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. మంచి కథతో వస్తున్న ఈ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలి అని కోరుకుంటున్నాను. తీసే సినిమాలు ఎక్కువ బడ్జెట్లో కాకుండా మంచి కంటెంట్ తో తక్కువ బడ్జెట్ తో ఉంటే సినిమాలు బాగుంటాయి. ఎక్కువ బడ్జెట్ పెట్టి తర్వాత టికెట్ రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అడగడం కంటే తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం మంచిది. ఈ ఎల్ వై ఎఫ్ అనే చిత్రం అలా తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ తో వస్తున్న చిత్రం. ఇటువంటి చిత్రాలను ప్రోత్సహించడంలో సినిమాటోగ్రఫీ మినిస్టర్ గా నేను ముందుంటాను. ఓటిటిలో అయినా థియేటర్లో అయినా తక్కువ బడ్జెట్ తో వచ్చే చిన్న సినిమాలు మంచి విజయాన్ని సాధిస్తున్నాయి. కొత్త సినిమాలతో పోటీపడుతూ కలెక్షన్స్ వసూలు చేస్తున్నాయి. ఈ చిత్రం కూడా అదే విధంగా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటీనటులు : శ్రీహర్ష, కషిక కపూర్, ఎస్. పి. చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య తదితరులు.

# దానం స్వరం మారుస్తున్నారా...

హైదరాబాద్, జనవరి 25, (న్యూస్ పల్స్)




గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ లో ఎమ్మెల్యే దానం తీరు చర్చనీయాంశంగా మారింది. నేతలంతా ఓ దారిలో ఉంటే? దానం రూట్ మాత్రం సెపరేట్ అన్నట్లుగా ఉంది. ప్రధానంగా కూల్చివేతల విషయాన్ని వ్యతిరేకిస్తున్నారు. బతుకొచ్చిన వాళ్లపై దౌర్జన్యం చేస్తారా..? అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు.'దానం నాగేందర్'? గ్రేటర్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆయన? కొద్దిరోజులకే కాంగ్రెస్ లో చేరారు. అంతేకాదు? పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా కూడా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండగా?. కొద్దిరోజులుగా ఆయనవ్యవహరిస్తున్న తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో చర్చనీయాంశంగా మారింది.దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం కూడా కాంగ్రెస్ పార్టీతో ముడిపడి ఉంది. గతంలో ఆ పార్టీ తరపున పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన? మంత్రిగా కూడా పని చేశారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో మంత్రి అయ్యారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడిన దానం నాగేందర్?.. బీఆర్ఎస్ పార్టీలో చేరారుబీఆర్ఎస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ 2018 ఎన్నికల్లో టికెట్ దక్కించుకున్నారు. బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిపై 28,402 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత పార్టీలో కీలకంగా మారారు. అంతేకాకుండా? 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరపున విక్టరీ కొట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డిపై 22,010 ఓట్ల తేడాతో నెగ్గారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా? బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ కు కు తెరలేపింది. దీంతో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్? కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు. అంతేకాకుండా? ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓడిపోయారు.బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన దానం నాగేందర్? కారు పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో ఫైర్ అవుతూ వచ్చారు. అసలు ఆ పార్టీలో కనీసం గౌరవం ఉండదంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇక అసెంబ్లీ వేదికగా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పరుషపదజాలం ఉపయోగించి వార్నింగ్ కూడా ఇచ్చారు. అప్పట్లో ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.గత కొద్దిరోజులుగా దానం నాగేందర్ తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. దీనికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత? హైదరాబాద్ లోని చెరువులు, నాలాలను రక్షించటమే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది. సీఎం రేవంత్ ఆలోచనలతో ఏర్పాటైన హైడ్రాను? ప్రభుత్వంలోని కీలక నేతలంతా స్వాగతిస్తూ వచ్చారు. అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే దానం తీరు సెపరేట్ గా ఉందనే చెప్పొచ్చు. ఆయన నియోజకవర్గ పరిధిలో జరిగిన హైడ్రా కూల్చివేతలను దానం తీవ్రంగా ఖండించారు. ఇలాంటి పనులతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటూ కూడా హితవు పలికే ప్రయత్నం చేశారుతాజాగా చింతల్ బస్తీలో జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్ పాత్?లు ఆక్రమణలను తొలగించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే దానం? అక్కడికి చేరుకున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. తన పర్మిషన్ లేకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నిబంధనల మేరకే కూల్చివేతలు చేస్తున్నట్లు అయితే? ముందుగా ఓల్డ్ సిటీ నుంచి ప్రారంభించాలంటూ హితవు పలికారు. అక్కడ కూల్చివేతలు చేసిన తర్వాత? తన నియోజకవర్గానికి రావాలంటూ కామెంట్స్ చేశారు.తాను హైదరాబాద్ వాడినే ఇక్కడ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోనంటూ దానం నాగేందర్ వార్నింగ్ ఇచ్చారు. కూల్చివేతల విషయంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానని? అప్పటివరకు ఆపాలని కోరారు.నిజానికి నగరంలో హైడ్రాతో పాటు జీహెచ్ఎంసీ కూల్చివేతల విషయంలో దానం నాగేందర్ చాలా సీరియస్ గా స్పందిస్తున్నారు. అధికారులను తీవ్రస్థాయిలో మందలిస్తున్నారు. కూల్చివేతల నిర్ణయం సరికాదని? ఇలాంటి వాటితో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనే అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేస్తున్నారు.కొద్దిరోజుల కిందట ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫార్ములా ఈరేస్ కేసుపై స్పందించారు. ఫార్ములా ఈరేస్ తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. కేటీఆర్ అరెస్ట్ అంశంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ కూడా రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఫార్ములా ఈరేస్ కేసులో విచారణ జరుగుతున్న సమయంలో? ఎమ్మెల్యే దానం చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారాయనే చర్చ కూడా వినిపించింది.మొత్తంగా అధికారపక్షంలో ఉన్న దానం నాగేందర్ తీరుపై ఆ పార్టీ నేతల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్నాయనే చెబుతున్నారు. ఎమ్మెల్యే దానం తీరు స్వపక్షంలో విపక్షంలా ఉందనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి?!

# రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం

హైదరాబాద్, జనవరి 25, (న్యూస్ పల్స్)

తెలంగాణలోని రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 12 వేలు ఇస్తామని రేవంత్ సర్కార్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖరీఫ్, రబీ రెండు విడతలుగా ఈ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. తొలి విడతగా.. ఈనెల 26న రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కాగా, సాగులో ఉన్న భూములకు మాత్రమే



పంట పెట్టుబడి సాయం అందిస్తామని సర్కార్ ఇది వరకే స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారులు సాగు భూముల లెక్కలు తేల్చారు.రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్ కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కొండలు, గుట్టలు, స్థిరాస్తి వెంచర్లు, హైవేలు ఇతర ప్రభుత్వ అవసరాల కోసం స్వాధీనం చేసుకున్న భూముల వివరాలను గుర్తించారు. ఇటువంటి భూములు దాదాపు 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్లు అధికారుల సర్వేలో తేలింది. ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో సాగుకు యోగ్యం కాని భూముల సర్వే నెంబర్లను ఆన్లైన్లో బ్లాక్ చేస్తున్నారు. సాగులో లేని భూములను మినహాయించి మిగిలిన భూములకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందించనున్నారు.రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో దాదాపు కోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. 69 లక్షల మంది రైతులు పట్టాదారులుగా ఉన్నారు. అయితే ఇందులో కొన్ని సాగులో లేని భూములున్నాయి. పట్టాలున్నా.. వాటిల్లో పంటలు వేయటం లేదు. ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంకులు, హోటల్స్, పార్కింగ్ స్థలాలు వంటివి ఏర్పాటు చేసి ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయా భూములను గుర్తించిన అధికారులు.. వాటికి రైతు భరోసా సాయం ఇవ్వొద్దని డిసైడ్ అయ్యారు. ప్రాథమికంగా తేలిన లెక్కల ప్రకారం 3 లక్షల ఎకరాలు సాగుకు పనికి రానివని గుర్తించారు. అవిపోగా.. మిగిలిన కోటి 49 లక్షల ఎకరాల భూములకు రైతు భరోసా అందించనున్నారు.రైతు భరోసా పథకం అమలుకు మొ?త్తం రూ.8900 కోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి. ఈసారి దఫా ఎకరాకు రూ.6 వేల చొప్పున ప్రభుత్వం అకౌంట్లలో డబ్బులు జమ చేయనుంది. ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్ రైతు భరోసా పంట పెట్టుబడి పథకం కింద నిధులు విడుదల చేయనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ముందు ఎకరా నుంచి మొ?దలుపెట్టి.. ఆ తర్వాత పూర్తి స్థాయిలో 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసేందుకు సర్కార్ సిద్ధమైంది.

1.49 కోట్ల ఎకరాలకు భరోసా..

సాగుకు అనుకూలమైన భూములకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో గత వానాకాలం సాగు చేసిన భూముల వివరాలను వ్యవసాయ శాక నుంచి ప్రభుత్వం తెప్పించుకుంది. దీని ఆధారంగానే రైతు భరోసా చెల్లించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈమేరకు జనవరి 26న రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే అవకావం ఉందని సమాచారం. ఈమేరకు రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసే అవకాశం ఉంది.

3 లక్షల ఎకరాలకు రాదు..

ఇదిలా ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం సాగు యోగ్యం కాని గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు సేకరించింది. ఇలాంటి భూములు 3 లక్షల ఎకరాలు ఉన్నట్లు తేలింది. వాటి సర్వే నంబర్లను కూడా అధికారుల బ్లాక్ చేశారు. మిగిలిన 1.49 కోట్ల ఎకరాలకు రైతు భరోసా కోసం రూ.8,800 కోట్లు అవసరమని ప్రభుత్వం నిర్ధారించింది. ఈమేరు నిధులు సేకరించే పనిలో ఆర్థిక శాఖ నిమగ్నమైంది.

మార్గదర్శకాలు ఇవీ..

? రైతు భరోసా కింద సాగు యోగ్యమైన వ్యవసాయ భూమికి ఏటా రూ.12 వేలు చెల్లిస్తుంది.

? సాగు యోగ్యమైన భూమిలో పంటలు వేసినా వేయకపోయినా రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఇందకు ధరణి, భూమాత పోర్టల్‌లో నమోదైన ఖాతాల ఆధారంగా చెల్లిస్తారు.

? ఆర్వోఎఫ్ఆర్పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులే.

? ఆర్బీఐ నిర్వహించే డీబీటీ పద్ధతిలో రైతు భరోసా సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు.

? రైతుభరోసా పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు అమలు చేస్తారు.

? ఎన్ఐసీ హైదరాబాద్ భాగస్వామిగా రైతు భరోసా ఆపరేషన్స్‌ను నిర్వహిస్తారు.

## మహిళలకు కుట్టుమిషన్లు...

నల్గొండ, జనవరి 25,

తెలంగాణలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రకరకాల పథకాలు అమలు చేస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మరో వినూత్న పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే తమ లక్ష్యమని పదే పదే చెప్తున్న ప్రభుత్వం.. మహిళలంతా తమ కాళ్ల మీద తాము నిలబడాలన్న ఆలోచనతో అందరికీ ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే.. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా.. మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన మహిళలకు.. ఉచితంగా కుట్టు మిషన్లను అందించనున్నారు. అర్హులైన వారు నేరుగా ఆన్‌లైన్‌లోనే అప్లై చేసుకునే అవకాశం ఉంది. అయితే ఈ కుట్టుమిషన్లను ఇప్పటికే కుట్టుపనిలో ట్రైనింగ్ పొందిన.. ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైనులు, పార్సీ లాంటి మతాలకు చెందిన మైనార్టీ మహిళలకు మాత్రమే ఇస్తారు.

ఈ ఉచిత కుట్టు మిషన్లు పొందేందుకు కావాల్సి అర్హతలు ఇవే:

మహిళ కనీసం 5వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి.

బాప్టిజం, బీసీ-సీ సర్టిఫికెట్ కలిగి ఉండాలి

కుట్టుపనిలో ట్రైనింగ్ పొందిన సర్టిఫికెట్ ఉండాలి. ౧ఉఅఓఈఅ అనుబంధంగా ఉన్న సంస్థల నుంచి శిక్షణ పొందిన వారు కూడా ఇందుకు అర్హులే.

21 నుంచి 55 సంవత్సరాల వయస్సు వారై ఉండాలి.

తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉండాలి లేదా ఆదాయ ధృవీకరణ పత్రం ఉండాలి. తప్పనిసరిగా నిరుద్యోగులై ఉండాలి.

కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామాల్లో రూ.1.5 లక్షలు గానూ.. పట్టణాల్లో రూ.2 లక్షల కంటే తక్కువగా ఉండాలి.

## ఆర్టీసీ యే ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసేల కేంద్రం చట్ట సవరణ చేయాలి

మంథని జనవరి 25, (న్యూస్ పల్స్)

ఆర్టీసీ స్వయంగా ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాలని, ఆర్టీసీలకు ఆ మేరకు నిధులు సమకూర్చి బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు డిమాండ్ చేశారు

తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు), స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్( ఐఎన్టియుసి) పిలుపు మేరకు రెండవ రోజైన శనివారం సైతం మంథని బస్ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు జేబులకు పలు డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మంథని డివిజన్ అధ్యక్షుడు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో పెద్ద ఎత్తున ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల అద్దె చెల్లింపు ఆర్టీసీకి భారంగా మారి, ఆర్టీసీ తీవ్రమైన నష్టాల్లోకి కూరుకుపోయే అవకాశం ఉందని అన్నారు . ఫలితంగా ఈ భారాలను ప్రజలపై మోపే ప్రమాదముంది. అదేవిధంగా ప్రైవేట్ కంపెనీ నుంచి బస్సులు అద్దెకు తీసుకోవడం వల్ల ఆర్టీసీ లో పనిచేస్తున్న డ్రైవర్లు, మెకానికులు, కండక్టర్ల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ప్రైవేట్ కంపెనీ నుంచి ఎలక్ట్రికల్ బస్సులను అద్దెకు తీసుకోవడం మానేసి ఆర్టీసీ యే ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసేల కేంద్రం చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా ఈ విషయంపై ఆలోచన చేసి ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంథని ఎస్ బ్ల్యు ఎఫ్ డిపో కార్యదర్శి రాపెల్లి రాజయ్య, ఉద్యోగులు శ్రీనివాస్, సురెందర్, రమేశ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## హనీ ట్రాప్ కేసులో ఐదుగురు అరెస్ట్

శ్రీకాకుళం

హనీ ట్రాప్ చేసి శ్రీకాకుళం జిల్లా పాతపట్నంకు చెందిన రామారావు నుంచి నగదు దోచేసిన ఘటనలో ఐదుగురుని భీమిలి పోలీసులు అరెస్ట్ చేశారు. కంచరపాలేనికి చెందిన వివాహిత (34), సురేశ్, చక్రధర్, వెంకటేశ్, విజయనగరానికి చెందిన లక్ష్మణ్ మరో ఇద్దరు దండుపాళ్యం బ్యాచ్ గా ఏర్పడ్డారు. వీరంతా ఆ మహిళ ద్వారా పలువురికి ఫోన్లు చేయించి ముగ్గులోకి దింపేవారు. ఈ క్రమంలో రామారావుని మోసం చేయగా, అతని ఫిర్యాదుతో డొంక అంతా కదిలింది

## ఓటరు ప్రతిజ్ఞ చేసిన మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది

మంథనిజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శనివారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము' అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి -పాపారావు, ఆరెపల్లి కుమార్, నక్క నాగేంద్ర -శంకర్,కొట్టె పద్మ రమేష్,కుర్ర లింగయ్య,చొప్పకట్ల హనుమంతు,వి కె రవి, వేముల లక్ష్మి -సమ్మయ్య లతో పాటు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ కొలువు కోసం డీప్

హైదరాబాద్, జనవరి 2

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ వేగం పుంజుకుంది. తాము ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడాదిలో 55 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్య పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రైవేటు కొలువులపై దృష్టిపెట్టారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వంలో ప్రైవేటు సంస్థల్లోనూ అర్హులకు ఉద్యోగాలు ఇచ్చేలా డీఈఈటీ(డీట్)యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ యాప్ ఏఐ ఆధారంగా పనిచేస్తుంది. పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా పనిచేస్తుంది. నిరుద్యోగులకు ఉన్న నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు ఈ డిజిటల్ ప్లాట్‌పాం కల్పిస్తుంది. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడమే లక్ష్యంగా దీనిని ప్రభుత్వం రూపొందించింది. దీంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రైవేటు సంస్థలో నిరంతరం ఉద్యోగాల కల్పనకు ఈ డీట్ యాప్ పనిచేస్తుందిఈ యాప్‌లో ఉద్యోగ సమచారంతోపాటు స్కిల్ ప్రోగ్రామ్‌లతోపాటు అన్నీ ఒకేచోట లభించేలా డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులోకి తెచ్చారు. ప్రత్యేక యాప్‌ను రూపొందించిన ప్రభుత్వం వివిధ కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను అలాగే అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ తదితర వివరాలను ఈ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులోకి తెస్తుంది. వివిధ అవసరాలకు తగినట్లుగా కంపెనీలు రిక్రూట్‌వెంట్ చేసుకుంటాయి. నిరుద్యోగులతోపాటు ఫైనల్ ఇయర్‌లో ఉన్న విద్యార్థులు తమ పూర్తి వివరాలను ఇందులో నమోదు చేసుకోవడం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది. వివరాలు నమోదుచేసుకున్న అభ్యర్థులకు కంపెనీలు తమ అవరసాలకు తగిన ఉపాధి అవకాశాలకు సంబంధించిన మెస్సేజ్‌లు, మెయిల్స్ పంపించడంతోపాటు కాల్స్ కూడా చేసి ఇంటర్వ్యూలునిర్వహిస్తాయి. ఈ యాప్ ద్వారా ఉద్యోగాలు కోరుకునేవారికి మాత్రమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చేవారికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. మెరుగైన స్కిల్స్ ఉన్నవారిని ఎంపిక చేసుకోవడానికి కంపెనీలకు వెసులుబాటు కలిగింది. డీట్ యాప్ ప్రస్తుతం ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది డీఈఈటీ పేరిట ఉంటుంది. దీనిని డౌన్‌లోడ్ చేసుకుని ఉద్యోగం కోసం సైన్‌ఇన్ అవ్వాల్సి ఉంటుంది. అందులో వారు అడిగిన ప్రొఫైల్ డేటాను పూర్తిచేసి దరఖాస్తులను సమర్పించాలి. యాప్‌లో లాగిన్ అయిన తర్వాత వీారు ఎలాంటి ఉద్యోగాలు చేయాలనుకుంటున్నారో చూడాలి. వీటితోపాటే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కూడా ఈ యాప్‌లో ఉంటాయి.

## ఎమ్మెల్యే గూడెం కార్యాలయం పై దాడి ఘటన పాల్పడినవారిపై కఠిన చర్యలు

పటాన్ చెరు జనవరి 25,

అప్రజాస్వామిక పద్ధతిలో జరిగే ఏలాంటి హింసాత్మక సంఘటనలను ఉపేక్షించేది లేదని ,అలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ మల్టిజోన్ 2 ఐజీ సత్యనారాయణ స్పష్టం చేశారు

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు,పటాన్ ఛెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడి నేపథ్యంలో ఐజీ సత్యనారాయణ పర్యటన ప్రాదాన్యత సంతరించుకుంది.. పటాన్ చెరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఐజీ శుక్రవారం జరిగిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన దాడికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రూపేష్, డిఎస్పీ రవీందర్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన 42 మందిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు, కేసుకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఐజీ సత్యనారాయణ మాట్లాడుతూ.. హైదరాబాద్ మల్టీజోన్ 2లో గద్వాల్,పటాన్ చెరు మినహా ప్రజాపాలన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య జరిగిన సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన సంఘటనకు సంబంధించి అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు జరిగిన అన్ని పరిణామాలు తమ నియంత్రణలో ఉన్నాయని, క్యాంప్ కార్యాలయం వద్ద ఘటన జరగటం వెనుక ఉన్న శక్తులను గుర్తిస్తామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## పిల్లలపై తల్లిదండ్రుల నిరంతరం పర్యవేక్షణ వుండాలి

సికింద్రాబాద్

టెక్నాలజీని సరైన దిశలో ఉపయోగించుకునే విధంగా చూడడంతో పాటు మాదకద్రవ్యాల బారిన పడకుండా, పిల్లల కదలికలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎల్లప్పుడు ఉండాలని నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో జరిగిన వార్షిక దినోత్సవ వేడుకలకు ఐపీఎస్ శరత్ చంద్ర పవర్ ముఖ్య అతిథిగా హాజరై అత్యుత్తమ ప్రతిభ కనబరచిన చిన్నారులకు బహుమతులు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన మార్గంలో టెక్నాలజీని ఉపయోగిస్తే కచ్చితంగా ఎదుగుదలకు తోడ్పడుతుందని, కానీ తప్పుడు దిశకు దారి తీయవచ్చు కాబట్టి ఎల్లప్పుడు పిల్లలతో మాట్లాడుతూ, పర్యవేక్షిస్తూ సరైన మార్గంలో ఉపయోగించే విదంగా మార్గదర్శకం చేయాలని, వారిలో ఆత్మవిశ్వాసం పెంచాలని తల్లిదండ్రులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, మాదక ద్రవ్యాల పట్ల కఠినంగా ఉందని, వాటి బారిన పడకుండా తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మన ఎదుగుదలలో స్నేహితుల ప్రభావం చాలా ఉంటుందని, స్నేహితుల ఎన్నికలో కూడా తెలివిగా ఉండాలని విద్యార్థులకు చెప్పారు.

=====================చీచీచీ

# ప్రజాప్రతినిధుల మధ్య ఫైట్...

ఖమ్మం, జనవరి 25, (న్యూస్ పల్స్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలకమైన ప్రాంతం భద్రాచలం నియోజకవర్గం. ఏజెన్సీ ప్రాంతంతో పాటు దక్షిణ అయోధ్యగా పిలువబడే ప్రాంతమిది. ఇలాంటి పుణ్యక్షేత్రాల్లో పోలీస్ పోస్టింగ్ ఉంటే రాజకీయ, అధికారులతో పరిచయాలు పెరుగుతాయి. దర్శనాలు చేయించి అధికారులను మచ్చిక చేసుకోవచ్చు. అక్కడ పోస్టింగ్ వస్తే చాలు.. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడైనా కావాల్సిన పనులు చేయించుకోవచ్చు. అలాంటి పోస్టింగ్ కోసం పైరవీలు భారీగా సాగుతాయి. అయితే ఆ పైరవీలు ఇప్పుడు భద్రాచలంలో ఇద్దరునేతల మధ్య పంతాన్ని రాజేశాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పొదెం వీరయ్య ఓటమి పాలైయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు కొద్దిరోజులకే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అప్పటి వరకు పోదెం వీరయ్య వర్సెస్ తెల్లం వెంకట్రావుగా ఉండే రాజకీయాలు ఒక్కసారిగా.. ఒకే పార్టీలో రెండు వర్గాలుగా మారిపోయాయి. పొదెం వీరయ్యకు భట్టి విక్రమార్క అండదండలు ఉన్నాయి. కార్పొరేషన్ పదవి కూడా తెచ్చుకున్నారు. తెల్లం వెంకట్రావుకు మంత్రి పొంగులేని శ్రీనివాస్‌తో మంచి సాన్నిహిత్యం ఉంది. వీళ్లద్దరి మధ్య ఉన్న పంతానికి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పోస్టింగ్‌లే కొలమానంగా మారిపోయాయి. గత ప్రభుత్వంలో భద్రాచలం పోస్టింగ్ కోసం ఆర్ వెంకటేశ్వర్లు ప్రయత్నించి విఫలమయ్యారు. కొత్త ప్రభుత్వం రాగానే ఎట్టకేలకు భద్రాచలం పోస్టింగ్ తెచ్చుకున్నాడు. అయితే ఆయన బాధ్యతలు చేపట్టి నెల రోజులు కాకముందే ఆర్ వెంకటేశ్వర్లకు బదిలీ ఆర్డర్ వచ్చేసింది. ఈయన బదిలీ వెనుక పొదెం వీరయ్య హస్తం ఉందని లోకల్ టాక్. సంజీవ రావు అనే పోలీస్ ఆఫీసర్ కోసమే.. వెంకటేశ్వర్లను బదిలీ చేయించారని ప్రచారం జరిగింది. సీఐ సంజీవరావు వచ్చి ఏడాది కూడా కాలేదు. ఈయనకు కూడా బదిలీ ఉత్తర్వులు రానే వచ్చేశాయి. దీని వెనుక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వ్యూహం ఉందనే గాసిప్ బలంగా వినిపిస్తోందిసీఐ సంజీవరావు ప్లేస్‌లో బరపాటి రమేశ్ అనే పోలీస్ ఆఫీసర్‌ను తీసుకుని వచ్చారని లోకల్ గాసిప్. ములుగుకు చెందిన రమేశ్‌కు పొదెం వీరయ్య ప్రత్యర్థి అయిన సీతక్క అండదండలు ఉన్నాయన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. బదిలీ లెటర్ రాగానే రమేశ్ హుటాహుటానా భద్రాచలంలో పీఎస్‌లో రిపోర్ట్ చేశారట. అయితే ఇక్కడే ట్విస్ట్ ఉంది. పాత సీఐ సంజీవరావు బదిలీ అవ్వడానికి ఇష్టపడటం లేదట. తాను వచ్చి కనీసం ఏడాది కూడా కాలేదని అప్పుడే బదిలీ ఎలా చేస్తారంటూ స్వరం వినిపిస్తున్నాడట. ఎలాగైనా తన బదిలీ అప్పించాలంటూ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యను రిక్వెస్ట్ చేస్తున్నారట. దీంతో కోపంతో ఊగిపోయిన పొదెం వీరయ్య.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. తాను తీసుకొచ్చిన వ్యక్తిని ఎలా బదిలీ చేస్తారంటూ నిలదీస్తున్నారట. ఇది ముమ్మాటికి తనకే అవమానమే అంటూ అసంతృప్తి వెళ్లగక్కారట. ఇటు ఎమ్మెల్యే తెల్లం సైతం సీఐ పోస్టు పంచాయితీని మంత్రి పొంగులేటి దగ్గరకు తీసుకువెళ్లారట. మొత్తానికి భద్రాచలం టౌన్ సీఐ పోస్ట్ పంచాయితీ మంత్రుల ముందుకు వెళ్లింది. ఇక్కడ రమేశ్ సీఐగా వస్తే తెల్లం పంతం నెగ్గినట్టు.. సంజీవరావును సీఐగా కొనసాగిస్తే.. పొదెం వీరయ్యకు మాట నిలబడినట్టు.. మరి రాయయ్య ఊరిలో చెలరేగిన ఈ పోస్టింగ్ పంచాయితీని మంత్రులు ఎలా డీల్ చేస్తారో చూడాలి

# ఎమ్మెల్సీ ఎన్నికలపై గులాబీ మౌనం...

హైదరాబాద్, జనవరి 25, (న్యూస్ పల్స్)

త్వరలో తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై.. అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఇక్కడి నుంచి ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అటు బీజేపీ ఈ సీటుపై కన్నేసింది. కానీ బీఆర్ఎస్ మాత్రం మౌనంగా ఉంది. పార్టీ నుంచి, కేసీఆర్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో నేతలు అయోమయంలో ఉన్నారు. 2023 అసెంబ్లీ



ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ఆ తర్వాత 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. మూడో స్థానానికి పడిపోయింది. ఆ తర్వాత వరంగల్- నల్గొండ- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. దాంట్లోనూ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో.. కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ ఎమ్మెల్సీ ఎన్నిక తెరపైకి వచ్చింది. దీనిపైనా కేసీఆర్ ఎటూ తేల్చడం లేదు. పోటీ చేయబోతున్నామని గానీ.. చేయడం లేదని గానీ చెప్పడం లేదుఅటు బీజేపీ, కాంగ్రెస్ మాత్రం గ్రౌండ్ వర్క్ చేస్తున్నాయి. ఒక్క బీఆర్ఎస్ పార్టీనే క్షేత్రస్థాయిలో వర్క్ చేయడం లేదనే టాక్ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆసక్తి చూపిస్తున్నారు. కానీ.. అధినేత నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో.. సైలెంట్‌గా ఉంటున్నారు. బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు క్యూకడుతున్నారు. ఈ నేపథ్యంలో అసలు కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారనే చర్చ పార్టీలో జరుగుతోంది. అయితే.. ఈ ఎన్నికల ప్రభావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థలపై ఎన్నికలపై పడుతుందనే చర్చ బీఆర్ఎస్‌లో జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవేళ ఓడిపోతే.. పంచాయతీ ఎన్నికలపై ప్రభావం చూపి.. ఆశించిన ఫలితాలు రావని గులాబీ బాస్ ఆలోచిస్తున్నట్టు నేతలు చెబుతున్నారు. కానీ.. అసలు పోటీ చేయకపోతే అస్త్ర సన్యాసం చేసినట్టు అవుతుందని కేసీఆర్ వద్ద కొందరు నేతలు అన్నట్టు తెలిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోతే క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని.. బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచినా పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదు. అభివృద్ధి కోసమంటూ అధికార పార్టీలో చాలామంది చేరతారు. ఇవన్నీ తెలిసినా కేసీఆర్ ఈ ఎన్నికపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని కారు పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా 100 ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని కేటీఆర్ గట్టిగా చెప్పారు. కానీ ఈ ఎన్నికపై ఎందుకు భయపడుతున్నారని కాంగ్రెస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే.. బీఆర్ఎస్ పట్టు ప్రజల్లో ఎలా ఉందో తెలుస్తుంది. పోటీ చేయకపోతే బీఆర్ఎస్ భయపడిందని రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేస్తారు. అప్పుడు క్యాడర్‌లో నమ్మకం సన్నగిల్లుతుంది. ఇది పార్టీకి మరింత ప్రమాదం. ఫలితాలు ఎలా వచ్చినా పర్లేదు.. పోటీ చేయాలని మెజార్టీ నేతలు కేసీఆర్ వద్ద అన్నట్టు తెలిసింది. ఫలితాలు ఆశించిన స్థాయిలో వస్తే.. శ్రేణుల్లో ఊపు వస్తుంది. మరింత గట్టి ఫైట్ చేయొచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. ఒకవేళ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోతే.. లోపం ఎక్కడుందో సరిచేసుకునే అవకాశం ఉంటుందని నేతలు అన్నట్టు తెలిసింది. అయినా కేసీఆర్ మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. చూడాలి మరి గులాబీ దళపతి ఏ నిర్ణయం తీసుకుంటారో.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టు అడుగులు

ఖమ్మం, జనవరి 25, ( భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కొంత స్థలాన్ని ప్రతిపాదించారు. సుజాతనగర్ మండలం గరీబ్‌పేటలో గుర్తించిన స్థలాన్ని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా బృందం తాజాగా పరిశీలించింది. ఏరో ప్లానింగ్,



ఆర్కిటెక్ట్, ఆపరేషన్స్, ఇంజినీరింగ్ విభాగం ప్రతినిధులు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి, కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, కేంద్ర బృందంతో కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన 5 అంశాలు ఇలా ఉన్నాయి. కేంద్ర బృందం ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు గరీబ్‌పేటకు చేరుకున్నారు. మ్యాప్ వివరాలతో పాటు చుట్టుపక్కల సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాల పరిధిలోని ప్రదేశాల్ని పరిశీలించారు. సమీపంలో ఉన్న వాగులు, కుంటలు, అడవి, భూ స్వభావం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు సుమారు 954 ఎకరాలు గుర్తించామని జిల్లా కలెక్టర్ వివరించారు. దీంట్లో అటవీశాఖకు చెందినది 754 ఎకరాలు కాగా.. పట్టా భూమి 200 ఎకరాలు ఉందని చెప్పారు. పరిసర ప్రాంతాల్లో ఎత్తైన విద్యుత్ టవర్లు, కొండలు, నీటికుంటలు లేవని కేంద్ర బృందానికి వివరించారు. నివాస గ్రామాలు ఈ స్థలానికి దూరంగా ఉన్నాయని వారికి వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనువైన ప్రాంతమని కలెక్టర్ కేంద్ర బృందానికి వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం అంశం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల దశాబ్దాల కల అని చెప్పారు. ఇక్కడి ప్రజలు ఉన్నతవిద్య, ఉద్యోగాల నిమిత్తం దేశ,విదేశాలకు వెళున్నారన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రామాలయం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో బౌద్ధస్తూపం ఉన్నాయని వివరించారువిమానాశ్రయ నిర్మాణానికి కలెక్టర్ ఎంపిక చేసిన భూమి అనువుగా ఉందని ఎంపీ రఘురామ్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ఎంపిక చేసిన భూమి తిరస్కరణకు గురైందని.. మూడు రాష్ట్రాల సరిహద్దున ఉన్న భద్రాద్రి జిల్లాలో ఎయిర్‌పోర్టు నిర్మాణం ఎంతో అవసరం అని అభిప్రాయపడ్డారు. అత్యవసర సమయాల్లో బలగాల తరలింపునకు అనుకూలంగా ఉంటుందని కేంద్ర బృందానికి వివరించారుగరీబ్‌పేటలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఉన్న సానుకూల అంశాలను.. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కేంద్ర బృందానికి వివరించారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో మన్యం జిల్లా పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. స్థలాన్ని పరిశీలించిన తర్వాత కలెక్టరేట్‌లో అందరూ కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రమాణాల ప్రకారం ఏఏఐ అధికారులకు వీలైనంత త్వరగా నివేదిక అందజేస్తామని.. కేంద్ర బృందం ప్రతినిధులు స్పష్టం చేశారు.

# రేషన్ కార్డులు రెడీ...

హైదరాబాద్, జనవరి 25,

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ మొదలు పెట్టనుంది. ఈమేరకు ఇప్పటికే గతంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, తర్వాత కుల గణన సందర్భంగా నమోదు చేసిన వివరాలతో సర్వే నిర్వహించింది. ప్రస్తుతం లబ్ధిదారుల జాబితా ఆమోదం ప్రక్రియ జరుగుతోంది. ఇందుకోసం గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తోంది. ఇది పూర్తయిన వెంటనే పథకాలు అమలు చేస్తుంది. రేషన్ కార్డులకు దరఖాస్తులకు వస్తున్న స్పందన నేపథ్యంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని నిర్ణయించింది. తాజాగా సభల్లో వచ్చే దరఖాస్తులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రులు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో హైదరాబాద్‌లో మాత్రం రేషన్ కార్డులు ఇప్పుడే జారీ చేయకూడదని నిర్ణయించింది. ఇదిలా ఉంటే.. రేషన్ కార్డుల జారీపై గ్రామ, వార్డు, బస్తీ సభలు కొనసాగుతుఅన్నయి. ఇప్పటికీ ఇంకా హైదరాబాద్‌లో మాత్రం సభలు మొదలు పెట్టలేదు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈనెల 26వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జారీ చేసే అవకాశం లేదు. కొంత ఆలస్యంగానే కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. ప్రజాపాలన సభలు, మీ సేవ కేంద్రాలకు అందిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకున్న అర్హులను గుర్తిస్తున్నామని మంత్రులు తెలిపారు. అర్హుల పరిశీలన సమయాన్ని పొడిగించేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈనెల 24 వరకు సభలు పూర్తి చేయాలని భావించినా గడువు సరిపోయే అవకాశం లేదు. దీంతో గడువు పెంచే ఆలోచనలో అధికారులు ఉన్నారు. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో మాత్రం జనవరి 26 నుంచే కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశం ఉంది. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు కూడా ఈ రోజు నుంచే ప్రారంభిస్తారు. ఇందిరమ్మ ఇళ్లు మొదట సొంత స్థలం ఉన్నవారికే ఇస్తారు. వారికి విడత వారీగా రూ.5 లక్షలు చెల్లిస్తారు. ఈమేరకు ఇప్పటికే ఎంపీడీవో కార్యాలయాల్లో మోడల్ ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టారు. ఇక సాగు యోగ్యమైన భూములన్నింటికి రైతు భరోసా, భూమిలేని కూలీలకు ఉపాధి హామీ పనిదినాల ఆధారంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తారు.

## గణతంత్ర దినోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

ఏలూరు

ఏలూరు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించే 76 గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పరిశీలించారు. పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్స్ ఎన్. సి. సి క్యాడెట్లు రిహార్సల్స్ నిర్వహించారు. రిపబ్లిక్ డే ఉత్సవాలకు విచ్చేసే వివిఐపి, వీఐపీ అతిథులకు కూచోవాడానికి సిట్టింగ్ ఏర్పాట్లు ఎలా చేశారు అనే విషయాలను గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

రిపబ్లిక్ డే ఉత్సవాలకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా కూర్చోవడానికి తగిన స్థలాన్ని ఏర్పాటు చేయాలి. మంచినీటి సౌకర్యం కల్పించాలి. ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిపబ్లిక్ డే ఉత్సవాన్ని రాష్ట్రంలోనే గుర్తించే విధముగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, ఏ .ఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ఎస్ శేఖర్, ఏ .ఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్. ఐ పవన్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

=====================

## కాలీగ్రఫీ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

సికింద్రాబాద్..

సికింద్రాబాద్ ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆర్ట్, కాలిగ్రఫీ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్ ను గవర్నర్ జీష్ణు దేవ వర్మ తిలకించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని చాటేలా ఏర్పాటు చేసిన ఆర్ట్ కాలిగ్రఫీని ఆయన తిలకించి సంతకం చేశారు. దాదాపు 60 చిత్రాలను ప్రదర్శనలో ఉంచినట్లు నిర్వహాకులు పేర్కొన్నారు .అనంతరం పాస్ పోర్ట్ కార్యాలయ ఆవరణలో గవర్నర్ మొక్కలు నాటారు.

## కసీఆర్, కేటీఆర్ లకు ఈనో ప్యాకెట్లు.. హైదరాబాద్ వ్యాప్తంగా బ్యానర్లు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్దావోస్ పర్యటనలో 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి సీఎం రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వలో, కాంగ్రెస్ పరిపాలనలో భారీ పెట్టుబడులను, తెలంగాణ అభివృద్ధిని కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ నేతల ఆరోపణఈ నేపథ్యంలో కడుపు మంట తగ్గేందుకు బీఆర్ఎస్ నేతలకు ఈనో ప్యాకెట్లు వాడాలంటూ, హైదరాబాద్ లో భారీగా హోర్డింగ్ లు ఏర్పాటు చేసారు. పెట్టుబడులు చూసి కడుపు మంటా? వాడండి ఈనో ..! పేరుతో హోర్డింగ్ లు ఏర్పాటు చేసారు. కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు, ఈనో ప్యాకెట్ తో హైదరాబాద్ లో బ్యానర్లు సంచలనంగా మారాయి. డైజెస్టు ద గ్రోత్ పేరుతో ఏర్పాటు చేసిన బ్యానర్లు ప్రజలు ఎంతగానో ఆకర్షిస్తున్నాయి.

# భద్రత ను పరిశీలించిన జిల్లా సెక్యూరిటీ సిబ్బంది.



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 25:

గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా వేడుకలు నిర్వహించనున్న సూర్యాపేటజిల్లా కేంద్రంలో పోలీస్ సెక్యూరిటీ సిబ్బంది భద్రత చర్యలను చేపట్టారు. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ సెక్యూరిటీ సిబ్బంది జిల్లా కేంద్రంలో ని హైటెక్ బస్టాండ్, కొత్త బస్టాండ్, ప్లై ఓవర్, పాత బస్టాండ్, పరేడ్ గ్రౌండ్ కు వచ్చే రోడ్డు మార్గాలను, పాత భవనాలు, రద్ది ప్రదేశాలను తనిఖీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరవుతున్న అతిథులు, అధికారులు, విద్యార్థులు, పౌరులు, ప్రజాప్రతినిధులు రక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించామని సెక్యూరిటీ సిబ్బంది తెలిపారు. తనిఖీలలో రోడ్ ఓపెనింగ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, బాంబ్ స్కాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 25:

ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మనమంతా ప్రతిసారి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మరింత చేరువగా సహకారం

బషీరాబాద్, జనవరి 25

: వ్యవసాయ పెట్టుబడికి రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించి సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ప్రతీ పంచాయతీకి ఒకప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండాలని, బహుళ సేవలు అందించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే మండలంలో నావాంద్గీ సహకార సంఘంతో పాటు మరో సంఘం



కొత్తగా ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో కాశీంపూర్‌లో కొత్తగా సహకార సంఘం ఏర్పాటుకు పాలకవర్గం తీర్మానించి ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మండలానికి ఒకటి ఉండటంతో రైతులకు దూరంగా ఉన్నాయి. ప్రస్తుతం నవాంద్గీ పీఏసీఎసలో 4,106 మంది సభ్యులు ఉండగా, 1300 మంది రైతుల వరకు రుణాలు తీసుకున్నారు. దీంతో రుణాలు, విత్తనాలు, ఎరువుల కోసం రైతులు దూరప్రయాణం చేసి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కాగా కొత్తగా ఏర్పాటు కాబోతున్న సంఘంతో రైతులకు ఆ ఇక్కట్లు తొలగనున్నాయి. కొత్తగా ఏర్పాటయ్యే కాశీంపూర్ సహకార సంఘం పరిధిలోకి నీళ్లపల్లి, జలాల్‌పూర్, ఇస్మాయిల్‌పూర్, పర్వత్‌పల్లి, మర్పల్లి, నవాల్గ, భోజ్యానాయక్‌తండా, హంక్యానాయక్‌తండా, బాబునాయక్‌తండా, గొట్టిగఖుర్దు, గొట్టిగకలాన్, కంసాన్‌పల్లి(ఎం), కాశీంపూర్, మల్కాన్‌గిరి, బద్లాపూర్, బద్లాపూర్‌తండా, కుప్పన్‌కోట్, రెడ్డిఘణాపూర్, మంతట్టి తదితర గ్రామాలున్నాయి. అయితే కొత్తగా కాశీంపూర్‌లో సంఘం ఏర్పాటు కానుండటంతో చుట్టుపక్కల గ్రామాల రైతులకు సేవలు మరింత చేరువకానున్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే కొత్త సంఘంలోకి ఆయా గ్రామాల పరిధిలోని రైతుల ఖాతాలను విభజించనున్నారు. ఈ కొత్త సంఘాన్ని అప్పట్లో కొనసాగిన పాత భవనంలో తాత్కాలికంగా కొనసాగించనున్నట్లు సమాచారం. ఈ విషయమై నవాంద్గీ పీఏసీఎస్ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డిని వివరణ కోరగా ప్రభుత్వ నిర్ణయం మేరకు కొత్త సంఘం ఏర్పాటు కాబోతున్నదని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాల మేరకు కొత్త సంఘం కోసం ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.

# ఇళ్లు, నాపరాతి గుట్టలకూ 'రైతు బంధు' ఇచ్చారు!

బషీరాబాద్, జనవరి 25 మండలంలోని పలు గ్రామాల పరిధిలోని వ్యవసాయేతర భూములు, నాపరాళ్ల గుట్టలకు పెద్ద ఎత్తున రైతుబంధు పథకం కింద చెల్లింపులు జరిగినట్లు తేలింది. రైతుభరోసా పథకాన్ని ఈనెల 26 నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి వ్యవసాయేతర భూముల సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. మండలంలోని క్యాద్గీరా, కొర్విచెడ్, నవాల్గ తదితర గ్రామాల పరిధిలో 374.02 ఎకరాల నాపరాళ్ల గనులు, గుట్టలు సాగు యోగ్యంగా లేనట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో 94.33 ఎకరాల ఇళ్ల స్థలాలుగా మారిన భూములు కూడా ఉన్నట్లు అ?ధికారులు తేల్చారు. సర్వే నంబర్ల వారీగా మొత్తం 490.3 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. జీవన్గిలో బ్రిడ్జి ఇరువైపుల ఆప్రోచ్ రోడ్డు నిర్మాణానికి 10 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి స్వాధీనం చేసుకోవడంతో ఆ భూములను వ్యవసాయేత భూములుగా గుర్తించి రైతుల పేర్లను తొలగించనున్నారు.

# నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 25:

నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.

శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,లి గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.



జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు.

నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నగర బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.

నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.

నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.

ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు.

ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

## పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ

### శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహణ




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 25:

జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల (పాత కలెక్టరేట్) నుంచి పాత బస్టాండ్ వరకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటర్ చైతన్య ర్యాలీ విజయవంతంగా జరిగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో మానవ హారం నిర్వహించి ఓటు హక్కు గొప్పతనాన్ని అధికారులు వివరించారు.

అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సీనియర్ సిటిజెన్ల కు సన్మానం చేశారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు మెమెంటో, సర్టిఫికెట్లను అందచేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ పరేడ్ ను పరిశీలించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 25:

గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లను పరిశీలించి గణతంత్ర దినోత్సవ పరేడ్ ప్రాక్టీస్ ను సూర్యాపేటజిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శనివారం పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేస్తూనే వేడుకలకు వచ్చే పౌరులకు ఎలాంటి అవసరం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ కమాండర్ గా ఆర్ ఐ నారాయణ రాజు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పీ, జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, ఆర్ ఐ నరసింహ, పరేడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు: కౌన్సిలర్ జక్కుల వీరయ్య యాదవ్





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 25:పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, అర్హులకే ప్రజా సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్ జక్కుల వీరయ్య అన్నారు. హుజూర్ నగర్ లోని మున్సిపాలిటీ పరిధిలో ని ఎస్ఎస్పి క్యాంప్ స్కూల్లో 23వ వార్డులో ప్రజా పాలనా సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు పథకాలు అందేలా చూస్తామని కౌన్సిలర్ జక్కుల వీరయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీలోని 23వ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తో కలిసి పాల్గొని దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను పెద ప్రజలకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నెల 26 నుండి రేషన్ కార్డుతో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు.నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలకు అర్హులైన అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. అలాగే లీస్ట్ లో పేరు రానివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని వారు వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముషం సత్యనారాయణ, మైపాల్, జానీ, మీరాభి, కరణం శీను, కొప్పెర శారద, మర్రి రవీందర్ రెడ్డి, తోట ఉ పేందర్, ప్రశాంత్, రాంబాబు, వార్డ్ ఆఫీసర్ రాంప్రసాద్, రంగారావు, నాగిరెడ్డి, ఆర్పి నాగమణి, విజయం, రంగమ్మ,వెంకటరమణ, లక్ష్మి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంధం తయారీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముజావర్ షేక్ సైదా, ముజావర్ సయ్యద్ జానీ



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 25:సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవం లో ప్రధాన ఘట్టం అయిన గంధం తయారీ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముజావర్ షేక్ సైదా, ముజావర్ సయ్యద్ జానీ తో కలిసి తయారుచేసి దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో, మిర్యాలగూడ ఎంఎల్ఏ బియల్ ఆర్ తో కలిసి ఉర్సు లో పాల్కొని గంధం తో ఊరేగించి దర్గా లో చదర్ కప్పి ప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాన్ పహాడ్ ఉర్సూ ఉత్సవాలకు ఒచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉందని అట్టి భక్తులకు తగినట్లు వసతులు ఏర్పాటు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వారు కోరిన కోరికలు తీర్చాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# 2025 జాతీయ ఓటరు దినోత్సవంలో బాగంగా ఓటు హక్కు విలువను కాపాడాలని, విద్యార్థులచే మానవహారం , ప్రతిజ్ఞ చేయించిన అదనపు కలెక్టర్ వి.విక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 25: ఓటు హక్కు విలువను కాపాడాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం 2025 ను భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఓటుహక్కు విలువను కాపాడాలని అన్నారు. నిజాయితీ పరులకు ఓటు వేయడం ద్వారా సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల్లో పోలింగ్ శాతం తక్కువ గాను, పల్లెల్లో పోలింగ్ శాతం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. చదువుకున్న అర్హత కలిగిన వారు బాధ్యతగా ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అందరికీ సమానులే అని వివరించారు. దేశంలో 2024 లో జరిగిన ఎన్నికల్లో 99 కోట్ల మంది ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోగా 66 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. 1950 సంవత్సరంలో భారత సంఘం ఏర్పాటు అయ్యిందని, 2020 నుండి జాతీయ ఓటరు దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు.అనంతరం సమావేశానికి హాజరైన వారందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముందు భారత ఎన్నికల కమీషనర్ సందేశాన్ని వినిపించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి సర్టిఫికెట్, మెమెంటో లు అందజేశారు. వయో వృద్ధురాలు, యంగ్ ఓటర్లను, థర్డ్ జెండర్ లను శాలువాలతో సత్కరించారు.జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని నిజాం సాగర్ చౌరస్తా లో




మానవ హారం ఏర్పడి, ప్రతిజ్ఞ లను అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్ చేయించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, టీఎన్జిఒ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, టీజిఒ అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు, పాఠశాలల ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ని గెలిపిస్తే కరీంనగర్ ప్రజలందరికీ ఉచితంగా నీళ్లందిస్తా: కేంద్ర మంత్రి బండి సంజయ్

## కేంద్రమంత్రి సమక్షంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, ఇద్దరు కార్పొరేటర్లు చేరిక







కరీంనగర్, జనవరి 25(భారత శక్తి):కరీంనగర్ నగర ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి ని గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి నల్లానీటిని ఉచితంగా అందిస్తానని హమిచ్చారు. శనివారం ఎస్ బీఎస్ ఫంక్షన్ హాలులో నగర మేయర్ సునీల్ రావుతోపాటు ఇద్దరు కార్పొరేటర్లు, వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీ లో చేరారు. వారందరినీ బీజేపీలోకి మంత్రి కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ సిద్ధాంతాలు నమ్మి బీజేపీలో చేరుతున్న కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవిలకు సాదర స్వాగతం. బీజేపీలో మీ చేరిక వందకు వంద శాతం ఉపయోగపడుతుందన్నారు. బీజేపీలో చేరుతామని చాలా మంది వస్తున్నారని అయితే భూకబ్జాలకు పాల్పడే వారిని బీజేపీలో చేర్చుకోబోం. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్ర మంత్రి రాకతో ప్రజలకు తేటతెల్లమైందన్నారు. ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదేనని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయాయని, బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చందాల పేరుతో పైసలు తీసుకుని మళ్లీ ఆ సంస్థనే ఇబ్బంది పెట్టడం ఎంత వరకు కరెక్ట్ కాదన్నారు.ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం లక్షల మంద విద్యార్థులు అలాల్లడుతున్నారని చెప్పారు. చ పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నా స్పందించరు.గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే కేంద్రం నిధులే కారణం.

కేంద్రం నిధులిస్తే... దొబ్బిపోతున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే... కేంద్రం నుండే నిధులు తెచ్చి కార్పొరేషన్ ప్రజలందరికీ 24 గంటలపాటు నీళ్లందిస్తాం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడీ కృష్ణారెడ్డి,నాయకులు వాసాల రమేష్, గుగ్గిళ్లపు రమేష్, దుబాలా శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 15వ జాతీయ ఓటరు దినోత్సవం.



లక్షెట్టిపేట్, జనవరి 25(భారత శక్తి):సాంఘిక సంక్షేమ గురుకుల ( బాలికల) పాఠశాల/ కళాశాలలో శనివారం 24న ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యత, ఓటు నమోదు గురించి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ గురించి విద్యార్థులకు అవగాహన పరుస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అలాగే వ్యాసరచన పోటీ, ఓటు ప్రాముఖ్యత గురించి పాటలు, డాన్సులు. క్విజ్ పోటీలు. భారత ఎన్నికల సంఘం యొక్క ప్రాముఖ్యత, ఫామ్-8, ఫామ్-6, పత్రాల యొక్క ప్రాముఖ్యత, విద్యార్థినిలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, కేంద్ర ఎన్నికల సంఘం యొక్క వెబ్సైట్ ఎన్నికల సమయంలో ఉపయోగించే యంత్రాల గురించి తదితర ఓటుకు సంబంధించిన పూర్తి జ్ఞానాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె రమా కళ్యాణి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె శ్రీలత మేడం, అధ్యాపక , ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 25:జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. సుధా, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

శనివారం సాయంత్రం నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ చేరుకున్న న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 25: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు.రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మె రాజు, రాంశంకర్ రెడ్డి, వడ్డీ రాజేందర్ రెడ్డి, నాయకులు విలాస్,మహేష్ రెడ్డి, తిరుమల చారి, నరేష్, పోతన్న,భోజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 25: నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ సమాజంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి సూచిక అని తెలిపారు. భారతదేశంలో ఓటు హక్కు అమలైన తీరును కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు పిల్లలందరికీ ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతను నాటికల రూపంలో ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలను కలెక్టర్, అధికారులు అభినందించారు. సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధ ఓటర్లను, ట్రాన్స్ జెండర్, మహిళ, నూతన యువ ఓటర్లను శాలువాతో సన్మానించి పూల మొక్కలను అందజేసి అభినందించారు. వీరందరూ ఓటర్లందరికి ఆదర్శమని తెలిపారు. సంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులందరికీ అదనపు కలెక్టర్లతో కలిసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, సిపిఓ జీవరత్నం, వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ట్రాన్స్ జెండర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, యువకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పురపాలక సంఘ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 25: నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పురపాలక సంఘ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లు ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో ప్రవేశ పెట్టిన పలు ఏజెండా లో పై చర్చించారు. ముఖ్యంగా నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్ %+.ా% 220 రద్దు తీర్మానం ప్రవేశ పెట్టడంతో పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు .

# హుజూర్ నగర్ ఉస్మానియా మస్జిద్ లో జల్సాయే ఆమ్ (ముస్లింల సమావేశం)

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి)జనవరి 25: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోనిఉస్మానియా మస్జిద్ లో శనివారంముస్లిం మైనారిటీల సమావేశంలో జాతీయ ముస్లిం పర్సనల్ లా బోర్డు మెంబర్ , మెహర్బా ఫౌండేషన్ జాతీయ వ్యవస్థాపకులు మౌలానా గయాసుద్దీన్ రష్ది ప్రసంగిసస్తూ ప్రపంచంలోని మానవులలో క్రమశిక్షణ ప్రేమ దయాగుణం పరోపకారం తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల పట్ల ప్రేమ ఆప్యాయత అనురాగం కనుమరుగవుతుందని కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై పోయిందని దీనివలన రాబోయే తరాలకు మానవ విలువలు రక్తసంబంధాలు తెలియకుండా కేవలం మనీ సంబంధాలు మాత్రమే కలిగి ఉండి సుఖశాంతులకు ఆత్మీయులకు స్నేహితులకు కుటుంబ సభ్యులకు దూరం అవుతున్నారని అన్నారు. ఇస్లాం లో ఇలాంటి వాటికి స్థానం లేదని దైవ ప్రవక్త చివరి ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం గారు మానవ జీవితం గురించి సమాజంలో ఎలా జీవించాలో తల్లిదండ్రులతో బంధుమిత్రులతో భార్యా పిల్లలతో కుటుంబంతో ఎలా మసలుకోని గౌరవించాలో దీనులకు అభాగ్యులకు వితంతువులకు అనాధలతో ప్రేమగా ఆప్యాయంగా ఏ విధంగా ప్రవర్తించాలో ఏ విధంగా తమ చేతనైన సహాయం చేసి వారిని సంతోష పరచాలో అట్టి మంచి కోరేవారిని చేసేవారిని అల్లాహ్ తాలా ప్రతిఫలంగా ఇహ పర సౌఖ్యాలు ప్రసాదించి ఉన్నత స్థాయి లో ఉంచుతారని అన్నారు. ముఖ్యంగా చాలామంది ముస్లింలకు యువకులకు మహిళలకు ఇస్లాం మరియు ఖురాన్ బోధనల జీవిత సారాంశం గురించి పూర్తిగా తెలియకపోవటం అవగాహన లేకపోవడం వలన వారు సన్మార్గంలో



పోలేకపోతున్నారని. మొబైల్ ఫోన్లు అతి వాడకం అనేక అనర్ధాలకు దారితీస్తుందని బంధుత్వాలను విడదీస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇస్లాం మతం లోని అల్లాహ్ తాల గ్రంథం ఖురాన్ సూక్తులను మరియు అల్లాహ్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు సల్లం హదీసుల ద్వారా మానవుని పుట్టుక నుంచి చనిపోయేంతవరకు ఎలా జీవించాలో సమాజంలో ఎలా నడుచుకోవాలో వివరంగా క్షుణ్ణంగా వివరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా సయ్యద్ రిజ్వాన్ మౌలానా అబ్దుల్ రహీం మౌలానా మక్ సూద్ మౌలానా అబ్దుల్ రహమాన్ ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ షేక్ బిక్కన్ జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ షేక్ సైదా ఖాదర్ సాబ్ జాన్ సైదా ఖయ్యూం అబ్బాస్ అలీ సిరాజ్ జావిద్ అబ్దుల్ రహీం షేక్ షఫీ ఎండి బాబా సలావుద్దీన్ భాష షారుఖ్ ఆయాజ్ నాగుల్ మీరా ఖాజా జానీమియా హుజూర్ నగర్ మండలంలోని ఉలమాలు హాఫిజ్ లు ఇమామ్ లు మజీద్ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు. ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి: రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ



వరంగల్ బ్యూరో(భారత శక్తి)జనవరి25:రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ ను వరంగల్ పోలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల కు హెల్మెట్ లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. సిపి అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జి ఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

# రామ..రామా!

**కాలు జారిన కమలం....**
**నోరు జారిన జనం....**
**పరుపెక్కిన మేయర్... పరువు జారిన బిజెపి.**

**కాలుకు క్యాన్సర్, చెట్టుకు చెదలు.**
**అవినీతి చేప చేరికతో కరీంనగర్ లో బిజెపి పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం.**

కరీంనగర్, జనవరి 25(భారత శక్తి):చెట్టుకు చేదలెక్కిన సంగతి తెలిసిందే..ఆ చెదలెక్కిన తీరును కూడా చూశాం...కానీ ఆ చెట్టే చేదలేక్కించుకున్న వైనం... బీజేపీ గుణమని నగర ప్రజలు అనుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఆహ్వా..!ఔరా..!!అయ్యో...అయ్యోయ్యో.. రామ.. రామ..అన్నట్టుంది కరీంనగర్ జిల్లా బిజెపి పార్టీ పరిస్థితి... దేశం కోసం, ధర్మం కోసం.. భారతమాత కి జై.. రామ లక్ష్మణ జానకి... జై బోలో హనుమాన్ కి అనే నినాదాలు రాను రాను కనుమరుగయ్యే ఆవకాశం ఏర్పడ్డది.. ఏది.. ఎక్కడ పోయింది భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం, ఏమైనట్టు అని కరీంనగర్ ప్రజలు నాలుగు కూడల్లవద్ద ఇదే చర్చా... పార్టీ సంస్థాగతంగా నేడు పెరిగి, బలపడ్డప్పటికీ ఇతర పార్టీల వారిని చేర్చుకుంటే ఇంకా బలం పెరుగుతుందోనని బీజీపీ పార్టీ నమ్మకం అన్నట్టుంది... అందుకే పరుపేక్కిన మేయర్... పరువు జారిన బీజేపీ అన్నట్టుంది. దీంతో కమలం పార్టీ కాలు జారినట్టు అయింది... దీంతో బిజీపీ పై నోరు పారేసుకుంటున్న జనం. బీజేపీకి రాష్ట్ర ప్రజలు పట్టం కడుదామనుకుంటే దానిని వదులుకొని బీజేపీ పార్టీ కాంగ్రెస్ పార్టీకి అప్పనంగా అధికారాన్ని అప్పగించింది. అయితే కరీంనగర్ లో భారతీయ జనతా పార్టీని ఆ పార్టీయే బొందపెట్టుకుంటుందీ... అడుగడుగునా అవినీతి జాడలు... మనిషి మనిషి మధ్యన కారిచిచ్చు పెట్టి కమలమెక్కి ఆ కమలానికి కారిచిచ్చు లేపనున్న ఈ పరుపెక్కే నేతలు. బిఆర్ఎస్ పార్టీ కి రోజు రోజుకూ గ్రాఫ్ తగ్గుతావుంటే ఆ పార్టీ ప్రజప్రతినిధులు ఇతర పార్టీలకు మొగ్గుచూపుతున్నారనడంలో ఆశ్చర్యం ఏమి లేదు. మూడు రోజుల్లో మాజీలు అని పిలిపించుకునే పరుపెక్కుతున్న నేతలను పార్టీలో చేర్చుకొని ఏమి సాధిస్తుంది ఈ బీజేపీ పార్టీ అనేది కొసమెరుపు.



# ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేస్తే సీపీఐ చూస్తూ ఊరుకోదు

## ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

## కరీంనగర్ టు డిపోను జేబీఎం సంస్థకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ధర్నా



కరీంనగర్, జనవరి 25, (భారత శక్తి):తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీని నిర్వీర్యం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అలా చేస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ పేరుతో కరీంనగర్ టు డిపోను జేబీఎం సంస్థకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం కరీంనగర్ టు డిపో ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఆర్టీసీని నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నట్లుగా ఉందని, డిపోలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించి వాటి నిర్వహణ బాధ్యతలను మెగా, జేబీఎం సంస్థలకు ఇప్పటికే అప్పచెప్పిందని వాటిని తక్షణమే వెనక్కి తీసుకొని ఆర్టీసీ సంస్థ పరిధిలోనే నిర్వహణ జరగాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల తయారీ కోసం మెగాకు 500 బస్సులు జేబీఎం సంస్థకు 500 బస్సులు తయారు చేసి ఇవ్వాలని ఒప్పందం చేసుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రెండు సంస్థల నుండి కొన్ని రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 400 బస్సులను ఆర్టీసీ సంస్థకు అప్పగించిందని, సంస్థ ఆ బస్సులను రాష్ట్రవ్యాప్తంగా కొన్ని డిపోలకు కేటాయించిందని, అందులో కరీంనగర్ టు డిపోకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు జరగగా టు డిపోలో ఉన్న పల్లె వెలుగు ఎక్స్ ప్రెస్,డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ఇతర డిపోలకు తరలించి అందులో ఉన్న ఉద్యోగులను కూడా ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేసారని, ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం టు డిపో ను జేబీఎం అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించిందని, ఆ నిర్ణయాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులు నడిచే రూట్ లలో ఎలక్ట్రిక్ డీలక్స్ సూపర్ లగ్జరీ బస్సులను నడిపి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకుండా మహాలక్ష్మి పథకాన్ని నీరు గారిచే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని అన్నారు. గతంలో కరీంనగర్ నుండి సిరిసిల్ల, కామారెడ్డి, గోదావరిఖని, లక్సెట్ పేట్, మంచిర్యాల ప్రాంతాలకు అత్యధికంగా పల్లె వెలుగు బస్సులు, ఎక్స్ ప్రెస్ బస్సులు నడిచేవని ప్రస్తుతం వాటిని తగ్గించి ఆ రూట్లలో ప్రైవేట్ హెయిర్ విత్ బస్సులను, ఎలక్ట్రికల్ డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతున్నారని వాటి మూలంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంకటస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థకు 58 వేల మంది కార్మికులు, ఉద్యోగులు ఉండేవారని నేడది 42 వేలకు పడిపోయిందని,పదివేలకు పైగా బస్సులు ఉండేవని నేడవి 9 వేలు కూడా లేకుండా పోయాయని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు కార్మికులకు తీవ్రమైన పని భారం పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారని,శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో కారుణ్య నియమకాలు తప్ప నూతన రిక్రూట్మెంట్ లేదని, ఆర్టీసీ డిపోల వద్ద గతంలో ఎగుమతి దిగుమతి కోసం కూలీ వారు పనిచేసేవారని కార్గో సర్వీస్ వచ్చిన తర్వాత కూలీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కొంతమందిని మాత్రమే ఉపయోగించుకుంటున్నారని, ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని ఎగుమతి,దిగుమతి చేసుకుంటున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ సంస్థను కాపాడడంతోపాటు, ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం ప్రైవేటు సంస్థలకు అప్పగించిన డిపోలను తిరిగి ఆర్టిసి సంస్థ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించక తప్పదని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, న్యాలపట్ల రాజు, పిట్టల సమ్మయ్య , భామండ్ల పెల్లి యుగేందర్, కంది రవీందర్ రెడ్డి, బోనగిరి మహేందర్, మచ్చ రమేష్, నాయకులు చెంచల మురళి, ఓర్సు కొమురయ్య, సత్యనారాయణ, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి , కాల్వ శ్రీనివాస్, హేమంత్ కుమార్, కేతవ్వ, శారద తదితరులు పాల్గొన్నారు.

# అభిప్రాయ సేకరణ లేకుండానే బీజేపీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక..?

## కేంద్ర పార్టీ ఇచ్చిన నిబంధనలు కరీంనగర్ కు వర్తించవా..?

## మళ్లీ కార్యకర్తల అభిప్రాయాలకు విలువ లేనట్లేనా..?


## సీల్డ్ కవర్ ఎన్నిక పై కేంద్ర పార్టీకి ఫిర్యాదు చేయనున్న ఆశావాహులు.

కరీంనగర్, జనవరి 25(భారత శక్తి):కరీంనగర్ జిల్లా బీజేపీ ఎన్నిక తీవ్ర వాగ్విదానికి దారి తీస్తున్నది. ముఖ్య%శీ%గా పార్టీలో అనేక ఏళ్లుగా పని చేస్తూ కార్యకర్తల అభిమానాన్ని చూరగొన్న నేతలకు మళ్లీ నిరాశ కలిగే విధంగా స్థానిక అగ్రనేత ఆదేశాలతో అభిప్రాయ సేకరణ లేకుండానే బీజేపీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక జరిగే ఆవకాశం ఉందని, దీనికి ఊతమిచ్చేలా జిల్లా రిటర్నింగ్ అధికారి సంకినేని వెంకటేశ్వర్ రావు జిల్లాకు వచ్చి అభిప్రాయ సేకరణ చేపట్టక పోవడం, జిల్లా ఆబ్జర్వర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షుని ఎన్నిక పై మౌనంగా ఉండడం ప్రధాన కారణమని ఆశావాహులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. కేంద్ర బీజేపీ పార్టీ నిబంధనల ప్రకారం జిల్లా అధ్యక్షుని ఎన్నిక చేయాలంటే మండల అధ్యక్షులు, ఆ పై స్థాయి భాధ్యతలు ఉన్న వారిని పిలిపించుకొని ఒక్కొక్కరి అభిప్రాయం తెలుసుకొని అందులో వారు చెప్పిన మెజారిటీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని, ఆ రిపోర్టును రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి పంపి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుని ద్వారా ప్రకటించాల్సి ఉంటుంది. కానీ కరీంనగర్ బీజేపీ అధ్యక్షుని ఎన్నిక ఆ విధంగా జరగకుండా, మండల అధ్యక్షులు, ఆ పై స్థాయి భాధ్యతలు ఉన్న వారి అభిప్రాయాలను తెలుసుకోకుండానే ఏవో కొన్ని అనామక పేర్లను పంపినారని, ఆ అగ్ర నేత కనుసన్నల్లోనే ఒక పేరును ప్రకటిస్తూ ఒకట్రెండు రోజుల్లో ఈ ఎన్నిక జరుగుతున్నట్టు సమాచారం. దీని



పై కార్యకర్తలు, ఆశావాహులు అసహనం వ్యక్తం చేయడంతో పాటు కార్యకర్తల మనసులోని అభిప్రాయాలకు తిలోదకాలు ఇచ్చి వారి అభిప్రాయాలకు విలువ లేకుండానే బీజేపీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక జరుగుతుండడం పై తీవ్ర చర్చకు దారి తీస్తున్నది. ఇది ఇలాగే కొనసాగి, అభిప్రాయ సేకరణ లేకుండానే కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక చేపడితే కేంద్ర బీజేపీ పార్టీకి ఫిర్యాదు చేస్తామని, ఈ విషయంలో వదిలిపెట్టేది లేదని, ఆ సీల్డ్ కవర్ ఎన్నిక రద్దు పరిచేదాకా కేంద్ర పార్టీ పెద్దలను కోరుతామని ఆశావాహులు తెలుపడం కొసమెరుపు.

# గతంలో కార్మికులు సాధించుకున్న హక్కులను హరించితే సహించేది లేదు : టి ఎన్ టి యు సి రాష్ట ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 25:రైస్ మిల్ డ్రైవర్లు గతంలో సాధించుకున్న హక్కులని హరించాలని ఏ యాజమాన్యం చూసినా సహించేది లేదని అవసరమైతే మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్ డ్రైవర్లను కోరారు.రైస్ మిల్లులలో పని చేసి డ్రైవర్స్ వేతన అలవెన్సులు పెంచే విషయంలో గత సంవత్సరం 2024 అక్టోబర్ లో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అగ్రిమెంట్ పూర్తి అయినప్పటికీ, నేటికీ మూడు నెలలు అవుతున్నా మిల్లర్ల యాజమాన్యం పెంపుకు ముందుకు రాకపోవడం సరైనది కాదని తక్షణమే కార్మికుల వేతన అలవేన్సులు, ఈనాడు పెరుగుతున్న నిత్యవసర ధరలు కనుగుణంగా పెంచాలని, గతంలో కార్మికులు సాధించుకున్న హక్కులను హరించితే సహించబోమని అవసరమైతే మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉంటారని యాజమాన్యాన్ని హెచ్చరించారు.హుజూర్ నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్ లో శనివారం జాయింట్ చర్చలు కి పిలవగా ఈ జాయింట్ చర్చల్లో ఒక్క టి ఎన్ టి యు సి కార్మికుల తరపున పాల్గొనడంతో మిగతా కార్మిక సంఘాలకు సమాచారం ఇవ్వక పోవడం తో మిగతా కార్మిక సంఘాలు రాకపోవడంతో ఈ నెల 28 తేదీన మంగళవారానికి వాయిదా పడ్డాయని మిల్లర్స్ యాజమాన్యం చెప్పటం జరిగిందని రోషపతి తెలిపారు. వచ్చే మంగళవారం జాయింట్ చర్చల్లో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కార్మికులు న్యాయమైన కోరికలు పరిష్కారానికి ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు హుజూర్ నగర్ నియోకవర్గ ఇంచార్జీ మండవ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు గెల్లి అప్పారావు కుక్కడపు అనిల్ ఓరుగంటి శ్రీను నవీన్ రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్ కంకణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

## తహసిల్దార్ సతీష్ కుమార్ .

మందమర్రి,భారత శక్తి,జనవరి 25:రాబోవు ఎన్నికలో ఏ ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శనివారం మందమర్రి పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్ పాల్గొని ర్యాలిని ప్రారంభించారు. ఈ ర్యాలీ మోడల్ స్కూల్ నుండి ప్రారంభించి మన ఓటు మన ఆయుధం, ఓటు మన హక్కు, ఓటును ఎవ్వరూ కొనలేరు అని విద్యార్థులు నినాదాలు చేస్తూ పాలచెట్టు వద్ద గల పంచముఖి టెంపుల్ ముందు వరకు వెళ్లి మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,ఎంపిడిఓ రాజేశ్వరరావు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీం, ఉపాధ్యాయులు,ప్రభుత్వ కార్యాలయాల





సిబ్బంది,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సభ పేరుతో కుట్ర రాజకీయాలకు తెరలేపడం సంజయ్ కి వెన్నతో పెట్టిన విద్య

## బిజెపి ఎన్నికల ప్రచారాన్ని తలపించిన సభ: సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి



కరీంనగర్, జనవరి 25(భారత శక్తి):జెండాలు పక్కన బెట్టినం, అభివృద్ధి జెండా పట్టామనీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశం చేశాడని, ఎంపీగా ఉన్నపుడు సోయిలేని కేంద్ర మంత్రికి స్థానిక ఎన్నికల పుణ్యమని జ్ఞానోదయం కలిగిందా అని సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆక్షేపించారు..శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేంద్ర మంత్రి సంజయ్ పై విమర్శలు సంధించారు. ఓవైపు అభివృద్ధి సభ మరోవైపు కుట్ర రాజకీయాలకు తెర లెపడం మంత్రి సంజయ్ కి వెన్నతో పెట్టిన విద్యగా అభివర్ణించారు. బిజెపి ఎన్నికల సభను తలపించేలా అభివృద్ధి పేరుతో ప్రచారాన్ని నిర్వహించారని, నగరంలో అన్ని కూడళ్లలో బిజెపి ఫ్లెక్సి లే నిడిపోయాని అరో.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతోనే స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగిందని, 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల్లో 400 కోట్ల రూపాయలు రాష్ట్ర వాటా అన్న సంగతి మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో బిజెపి నిర్వహించిన సభలోప్రోటోకాల్ అంశంలో అధికారుల నిర్లక్ష్యం సరైంది కాదని, ఇలాంటివి తిరిగి పునరావృతం కావొద్దు హితవు పలికారు. ప్రజా పాలన గ్రామసభలపై ప్రతిపక్షాల ఆరోపణలు కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్టైందని విమర్శించారు. ఉనికిని చాటుకునేందుకు బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే యత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దనీ స్పష్టం చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిని అడుగడుగునా గన్మెన్లు అవమాననికి గురిచేయడం సబబు కాదని అన్నారు. కేంద్ర పట్టణభివృద్ధి శాఖ మంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైతే తానుకూడా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా కొనసాగుతూ ఉన్నానని, తనకు ఆహ్వానం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

# మేయర్ సునీల్ రావు రూపంలో బిఆర్ఎస్ కి పట్టిన శని విరగడైంది: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు



కరీంనగర్, జనవరి 25 (భారత శక్తి):మేయర్ సునీల్ రావు బిఆర్ఎస్ పార్టీని వదలి బిజెపి లో చేరడం ద్వారా కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. శనివారం నగరంలోని ఓ హెూటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఎదిగి అక్కడ మోసం చేసి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన సునీల్ రావును మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ వద్ద నమ్మకంగా ఉండి పదవులు పోంది పదవీకాలం ముగియగానే పార్టీ మారడం ఆయన విజ్ఞతకే వదిలేస్తమన్నారు. నిన్నటికదా బిజెపిని తిట్టిన సునీల్ రావు తన పదవీకాలం ముగియగానే తన మీద ఉన్న కేసుల భయంతో బిజెపిలో చేరుతున్నారని ఆరోపించారు. బిజెపిలో నేడు అధికారికంగా మాత్రమే ఈరోజు చేరుతున్నాడు కానీ వారు గత పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే సునీల్ రావు బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి అయిన బండి సంజయ్ తో చీకటి ఒప్పందం చేసుకుని సునీల్ రావును మేయర్ స్థానంలో కూర్చోబెట్టిన బోయినపల్లి వినోద్ కుమార్ గారినే వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావుకే దక్కిందన్నారు. ఉసరవెల్లి కూడ సిగ్గు పడే విధంగా ప్రొద్దు తిరుగుడు పువ్వును కూడ మించిపోయి తన స్వలాభం కోసం అధికారం ఎక్కడ ఉండే అక్కడ వలసపోయే సునీల్ రావు బిజెపిలో కూడ ఎక్కువ కాలం ఉండదని, రాజకీయ చరిత్రనే వెన్నుపోటులతో మొదలైందని, జగపతిరావు దగ్గర నుండి మొదలు పెడితే వినోద్ కుమార్ వరకు ఒక డజను మంది నాయకులను వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావు కు ఉందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలలో గంగుల కమలాకర్ ను కూడ స్నేహితుడు అనికూడ చూడకుండా అసెంబ్లీ ఎన్నికలలో ఓడించటానికి ప్రయత్నం చేసిన నీచమైన చరిత్ర సునీల్ రావుదేనన్నారు.ఇప్పుడు మాత్రం బిఆర్ఎస్ పార్టీలో ప్రతి నాయకుడు, పార్టీ కార్యకర్తలు చాలా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఈరోజు కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని వారు సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు.

# విద్యార్థులు, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు:మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి ఎస్ ఐ హైమ

మంచిర్యాల, జనవరి 25(భారతశక్తి): మంచిర్యాల జిల్లా షి టీమ్, హెల్త్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో పట్టణంలోని గర్మిళ్ల నందు గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ ఎస్ ఐ మాట్లాడుతూ జిల్లా లో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, %ు-ూౌఖీజు% అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని మహిళలు,బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉ



ండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసులు ద్వారా విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శ్రీలత, హెల్త్ ఆఫీసర్, పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు,పేరెంట్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద పట్టభద్రులకు సంక్షేమ నిధి

## విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషిచేస్తా

## పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, జనవరి 25, (భారతశక్తి):రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుపేద ఉపాధ్యాయుల కోసం సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడు పడతానని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగం నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే ఒక ప్రైవేటు టీచర్ గెలిచినట్టేనని తెలిపారు.ప్రైవేటు విద్యాసంస్థల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత తో పాటు, హెల్త్ కార్డుల మంజూరీకి కృషి చేస్తానని ని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరి సమయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేటు జూనియర్ డిగ్రీ పిజి కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు, విద్యార్థులకు స్కాలర్షిప్పులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వంతో



మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. గత ఐదు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రంథాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించాలని కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు. ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఓటు పౌరులకి రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కు

## 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలి.

## ప్రజాస్వామ్యం లో ప్రధాని నుండి వార్డు మెంబర్ వరకు ఎన్నుకునే అవకాశం పౌరులకి ఉంది.

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జనవరి 25:ఓటు హక్కు అనేది పౌరులకి రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో ఓటు వేయటం బాధ్యతగా భావించి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని అన్నారు. పార్లమెంట్ ద్వారా కేంద్ర జాబితాలో ఉన్న అంశాలపై చట్టాలు చేసేందుకు పార్లమెంట్ సభ్యులను ,శాసన సభ ద్వారా రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలపై చట్టాలు చేసుకునేందుకు రాష్ట్ర శాసన సభ్యులని ఎన్నుకుంటామని తెలిపారు.భారతదేశం లో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా జిల్లా పరిషత్,మండల పరిషత్,గ్రామ పంచాయతీ అనే మూడు అంచేల వ్యవస్థ అలాగే 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపాల్టీ వ్యవస్థ ఏర్పాటు చేయటం జరిగిందని ప్రధానమంత్రి నుండి వార్డు మెంబర్ వరకు ఉన్న ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం 326 వ అధికరణ ద్వారా పౌరులకి ఓటు హక్కు కల్పించటం జరిగిందని, బ్రిటిష్ పాలిత భారతదేశం లో కొందరికి మాత్రమే ఓటు హక్కు ఉండేదని తదుపరి స్వతంత్ర భారతదేశం లో 21 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని,1988 వ సంవత్సరం లో 61 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు ని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి కల్పించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకుంటే బూత్ లెవల్ లో బి యల్ ఓ పరిశీలించి ఆమోదం కొరకు ఎ ఈ ఆర్ ఓ (తహశీల్దార్) కి పంపటం జరుగుతుందని,తదుపరి ఎ ఈ ఆర్ ఓ ఆమోదం తెలిపిన తర్వాత ఈ ఆర్ ఓ (ఆర్డీఓ )ఓటు హక్కు కల్పించి ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసి ఎన్నికలలో ఓటు వేసే అవకాశం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి లో ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈ వి యం ల ద్వారా, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని 2023 నవంబర్ లో రాష్ట్ర శాసన సభ సభ్యుల ఎన్నికలు జరిగాయని అప్పుడు జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు అయినది కానీ తదుపరి 2024 మే లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో 74 శాతమే నమోదు అయిందని తెలిపారు.పౌరులు ఓటు వేయటం అప్షన్ లాగా కాకుండా బాధ్యతగా భావించి కుల, మతాలకు అతీతంగా నిస్పక్షపాతంగా పాలకులను ఎన్నుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాలలో అక్షరాస్యత తక్కువ ఉన్న ప్రజలు ప్రతి ఎన్నికలో ఓటు వేస్తున్నారు కానీ అర్బన్ ప్రాంతంలో అక్షరాస్యత ఎక్కువ ఉన్న ఓటింగ్ శాతం మాత్రం తక్కువ నమోదు అవుతుందని, పౌరులకు ఎక్కువ అవగాహన కల్పించి ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.వచ్చే ఎన్నికలలో ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి పోలింగ్ శాతం ని పెంచాలని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు ప్రతి ఒక్కరిచే కలెక్టర్ ఎన్నికల ప్రతిజ్ఞ చదివించారు.తదుపరి కలెక్టర్ కొత్త ఓటర్ కార్డులు యువతకి అందజేశారు అలాగే సీనియర్ సిటిజన్స్ ని, భవిత కాలేజీ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి లను సన్మానించారు.బెస్ట్ ఈ ఆర్ ఓ గా విధులు నిర్వహించిన హుజూర్నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ లకి, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాస్ రాజ్ కి అలాగే ఎ ఈ ఆర్ ఓ లుగా విధులు నిర్వహించిన సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, హుజూర్నగర్ తహసీల్దార్ నాగర్జన రెడ్డి, ఎలక్షన్ డి టిలు కోదాడ డిటి సుధారాణి, హుజూర్నగర్ డిటి కమలాకర్, తుంగతుర్తి డిటి కంట్లమయ్య లకు, బెస్ట్ బి యల్ ఓ గా సూర్యాపేట 109 పోలింగ్ కేంద్రం బి యల్ ఓ బంగారు పద్మ కి కలెక్టర్ మెమెంటో అందజేశారు.ఎలక్షన్ ఆపరేటర్ లుగా విధులు నిర్వహించిన 11 మందికి,20 మంది బి యల్ ఓ లకు కలెక్టర్ సర్టిపికెట్ లు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ లు శ్రీనివాస్ లు, సూర్యనారాయణ, వేణుమాధవ్,ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు,తహసీల్దార్ లు, నాయబ్ తహసీల్దార్ లు,ఎలక్షన్ ఆపరేటర్లు, బి యల్ ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్,భవిత కాలేజీ విద్యార్థులు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధ తాగుజలాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఆమనగల్లు, జనవరి 25

శుద్ధ తాగుజలాలు సంపూర్ణ ఆరోగ్యానికి ఉపకరిస్తాయని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పన, కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని అన్నారు. కుప్పగండ్ల గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఆదివారం రాఘవేందర్రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తెలుసుకొని సొంత నిధులతో నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని స్థానికులు సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయాలకు చోటు లేకుండా ప్రజలంతా పాలు పంచుకోవాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామీణ ప్రజలు శుద్ధ తాగుజలాలు అందించేందుకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా నీటిశుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చిన ఉ



ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, మొక్తాల రమేశ్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను, సాగర్, రమేశ్ యాదవ్, రమేశ్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, శ్రీధర్, జంగయ్య, గణేశ్, కృష్ణ, బాల్‌రాజ్, మురళియాదవ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కుబేరుల జాబితా.. బెజోస్‌ను దాటేసిన జుకర్ బర్గ్



మెటా సీఈవో మార్క్ జుకర్ బర్గ్ ( అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. జెఫ్ బెజోస్‌ను దాటి తొలిసారిగా ఈ స్థానానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని బ్లూమ్‌బర్గ్ ) బిలియనీర్ ఇండెక్స్ వెల్లడించింది.

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం జుకర్‌బర్గ్ సంపద 206 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ () సంపద 205 బిలియన్ డాలర్లు. ఇక ఈ జాబితాలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 256 బిలియన్ డాలర్లతో అగ్ర స్థానంలో కొనసాగుతున్నారు. భారతీయ బిలియనీర్ ముకేశ్ అంబానీ 107 బిలియన్ డాలర్ల సంపదతో 14వ స్థానంలో ఉండగా.. 100 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ ( 17వ స్థానంలో ఉన్నారు.

ఇటీవల మెటా షేర్లు అంచనాలకు మించి రాణించాయి. రెండో త్రైమాసికంలో అమ్మకాల్లో మెరుగైన వృద్ధి నమోదవ్వడంతోపాటు ఏఐ చాట్‌బాట్‌లను మరింత శక్తివంతంగా మార్చేందుకు లార్జ లాంగ్వేజ్ మోడళ్లను పెంచడంతో మెటా షేర్లు 23శాతం పెరిగాయి. దీంతో గురువారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో సంస్థ షేరు విలువ ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకి 582.77 డాలర్ల వద్ద ముగిసింది. ఏఐ రేసులో ముందంజలో నిలిచేందుకు డేటా సెంటర్‌లు, కంప్యూటింగ్ పవర్‌పై మెటా పెద్ద ఎత్తున డబ్బుల్ని వెచ్చిస్తోంది. తాజాగా ఓరియన్ ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్‌ను కూడా పరిచయం చేసింది.

# సెకండరీ డిస్‌ప్లేతో లావా అగ్ని3.. ధర, ఫీచర్లు ఇవే..

దేశీయ మొబైల్ తయారీ సంస్థ లావా (కొత్త మొబైల్‌ను తీసుకొచ్చింది. ఇప్పటికే అగ్ని సిరీస్‌లో రెండు మొబైల్స్‌ను లాంచ్ చేసిన కంపెనీ తాజాగా సెకండరీ డిస్‌ప్లేతో మరో మొబైల్‌ను ఆవిష్కరించింది. లావా అగ్ని33) పేరిట శుక్రవారం లాంచ్ చేసింది. సాధారణంగా అన్ని స్మార్ట్‌ఫోన్లలో ఉండే డిస్‌ప్లేతో పాటు వెనుకవైపు కూడా మరో డిస్‌ప్లేతో తీసుకురావడం విశేషం.

బ్యాక్ కెమెరా పక్కనే ఈ చిన్న డిస్‌ప్లేతో లావా అగ్ని3 వస్తోంది. మ్యూజిక్, స్టాప్‌వాచ్, అలారమ్ క్లాక్.. ఇలా అన్నింటినీ బ్యాక్ డిస్‌ప్లే సాయంతో ఆపరేట్ చేసేయొచ్చు. కాల్స్ లిఫ్ట్ చేయడంతో పాటు సెల్ఫీలు కూడా తీసుకోవచ్చని కంపెనీ చెబుతోంది. మిడ్ రేంజ్‌లో యాక్షన్ బటన్‌తో వస్తున్న ఫస్ట్ భారత్ మొబైల్ ఇదే అని కంపెనీ లాంచ్ సమయంలో వెల్లడించింది.

ప్రపంచ కుబేరుల జాబితా.. బెజోస్‌ను దాటేసిన జుకర్ బర్గ్

మూడు వేరియంట్లలో కంపెనీ అగ్ని3ని లాంచ్ చేసింది. 8జీబీం 128జీబీ వేరియంట్ (ఛార్జింగ్ అడాప్టర్ లేకుండా) ధర రూ.20,999గా, 8జీబీం 128జీబీ వేరియంట్(ఛార్జింగ్ అడాప్టర్‌తో) ధర రూ.22,999గా కంపెనీ ప్రకటించింది. 8జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.24,999గా కంపెనీ నిర్ణయించింది. వైట్, బ్లూ రంగుల్లో అందుబాటులో ఉంది. ప్రారంభ ఆఫర్ కింద ప్రతి వేరియంట్‌పై రూ.2వేలు రాయితీ అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇక ఛార్జర్ వద్దనుకుంటే మరో వెయ్యి రుపాయలు తగ్గింపునకే



లభిస్తుంది. ప్రీ బుకింగ్‌లు మొదలయ్యాయని, ఈనెల 9 నుంచి విక్రయాలు ప్రారంభం అవుతాయని లావా తెలిపింది. అగ్ని 2 ఎక్స్ఛేంజ్‌పై ఫ్లాట్ రూ.8వేలు, అగ్ని1 పై రూ4వేల వరకు తగ్గింపు ఉంటుందని వెల్లడించింది.

లావా కొత్త ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే.. ముందువైపు 6.78 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, వెనుకవైపు 1.74 అంగుళాల సెకండరీ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. 120%ఎఓ% కర్వ్‌డ్ డిస్‌ప్లేతో వస్తోంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఆండ్రాయిడ్ 14తో లాంచ్ చేసిన ఈ మొబైల్‌కు రెండేళ్ల పాటు ఆండ్రాయిడ్ అప్‌డేట్లను ఇస్తోంది. 50ఎంపీ ప్రధాన కెమెరా (ఐఓఎస్), 8 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 8 ఎంపీ టెలిఫొటో లెన్స్‌తో వస్తోంది. ఇక ముందు వైపు సెల్ఫీ కోసం 16 ఎంపీ కెమెరా ఇస్తున్నారు. 5,000%పామ్హ% బ్యాటరీ, 66%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో దీన్ని తీసుకొచ్చారు. మూడేళ్ల క్రితం షామీ కూడా వెనుకవైపు చిన్న డిస్‌ప్లేతో స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. అందులో సమయం, బ్యాటరీ ఛార్జింగ్ చూసుకునేందుకే వీలయ్యేది.

# వేతన పెంపు ప్రస్తుత త్రైమాసికంలో



దిల్లీ: వేతన పెంపును ఆలస్యం చేసినా, ఉద్యోగులు రాజీనామా చేయలేరనే భావనకు ఐటీ కంపెనీలు వచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అందువల్లే ఆర్థిక సంవత్సరం ఆరంభంలో లేదంటే రెండో త్రైమాసికంలో చేపట్టాల్సిన వేతన పంపును మూడో త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు), ఆ తరవాతకు వాయిదా వేస్తున్నాయని సమాచారం. అంతర్జాతీయ క్లయింట్లు, ఐటీ సేవల కోసం కేటాయించే మొత్తాలు తగ్గించుకున్న నేపథ్యంలో ప్రాజెక్టుల రాక ఆలస్యమైంది. దీంతో వ్యయాలు నియంత్రించి, లాభదాయకత నిలబెట్టుకునేందుకే వేతనాల పెంపును ఐటీ కంపెనీలు వాయిదా వేశాయని బ్రోకరేజీ సంస్థల నివేదికలు, విశ్లేషకుల అభిప్రాయాలను ఉటంకిస్తూ ఓ ఆంగ్ల వెబ్‌సైట్ పేర్కొంది. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, ఎల్ఐటీఐ మైండ్‌ట్రీ, ఎల్‌అండ్‌టీ టెక్ సర్వీసెస్ లాంటి కంపెనీలు వేతన పెంపును ఆలస్యం చేసి.. ఇప్పుడు చేపడితే, 2024-25 రెండో అర్ధభాగంలో ఆయా కంపెనీల మార్జిన్లపై ప్రభావం ఉంటుంద'ని బ్రోకరేజీ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది.

హెచ్‌సీఎల్ టెక్ మార్జిన్లు గణనీయంగా పెరగొచ్చు

జులై- సెప్టెంబరులో ఐటీ కంపెనీల మార్జిన్లు త్రైమాసిక ప్రాతిపాదికన సగటున 25 బేసిస్ పాయింట్ల మేర పెరొగొచ్చన్నది బ్రోకరేజీ అంచనా. 'ఇన్ఫోసిస్, విప్రో, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా మార్జిన్లు 20- 110 బేసిస్ పాయింట్ల శ్రేణిలో పెరగొచ్చు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), కోఫోర్జ్ మార్జిన్లలో 30-110 బేసిస్ పాయింట్ల క్షీణత ఉండొచ్చు' అని తెలిపింది. ఇన్ఫోసిస్ మార్జిన్ 10 బేసిస్ పాయింట్లు పెరిగి 21.2 శాతానికి చేరే అవకాశం ఉందని నోమురా అంచనా వేస్తోంది. హెచ్‌సీఎల్ టెక్ మార్జిన్ 120 బేసిస్ పాయింట్లు పెరిగి 18.3 శాతానికి చేరొచ్చని పేర్కొంది. వేతనాల పెంపు ప్రభావంతో కోఫోర్జ్ మార్జిన్ 110 బేసిస్ పాయింట్ల మేర తగ్గే అవకాశం ఉంది. దీని ప్రకారం చూస్తే.. మధ్య స్థాయి ఐటీ కంపెనీలు వేతన పెంపును వాయిదా వేసినప్పటికీ, ఉద్యోగులకు అంతకుముందు ఇచ్చిన పారితోషిక హామీలకు సంబంధించి ఒత్తిడిని ఎదుర్కోవచ్చని తెలుస్తోంది. మరో మధ్య స్థాయి ఐటీ సంస్థ టాటా ఎలెక్సీ మార్జిన్ 140 బేసిస్ పాయింట్ల మేర తగ్గే అవకాశం ఉంది. తక్కువ సామర్థ్య వినియోగం, జూనియర్ ఉద్యోగులకు వేతనాల పెంపు ఇందుకు కారణమని కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ చెబుతోంది. ఈ అంచనాలపై ఐటీ కంపెనీలు స్పందించలేదు.

నిపుణులను కోల్పోవాల్సి రావొచ్చు..

ఐటీ రంగానికి ప్రతికూలతలు తొలగిపోతున్నాయని అభిప్రాయం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో, సమీప భవిష్యత్తులో వేతనాల పెంపుపై ఉద్యోగులు ఆశావహ దృక్పథంతో ఉన్నారు. అక్టోబరు-డిసెంబరులో కూడా వేతనాలు ఆశించినమేర పెంచకుంటే.. ఐటీ కంపెనీలు నిపుణులను కోల్పోవడం ప్రారంభం అవుతుందని, అందుకే ఆయా సంస్థలు కళాశాల ప్రాంగణాల్లో ఫ్రెషర్స్‌ను ఎంపిక చేసుకుంటున్నాయని ఈఐఐఆర్ ట్రెండ్ వ్యవస్థాపకుడు, సీఈఓ పరీఖ్ జైన్ తెలిపారు. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో, టెక్ మహీంద్రా సహా పలు దిగ్గజ ఐటీ కంపెనీలు మొత్తంగా 81,000- 88,000 మంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు సమాచారం. ఈ ప్రభావం ప్రస్తుత ఉద్యోగులపై పడొచ్చని అంటున్నారు. ఇప్పటివరకు ఐటీ నిపుణుల వలసల రేటు నియంత్రణలో ఉందని నెల్సన్‌హాల్ ప్రధాన పరిశోధన విశ్లేషకుడు గౌరవ్ పరాబ్ చెబుతున్నారు. అధిక వేతనాలు పొందుతున్న, అందుకు తగ్గట్లు ఆధునిక నైపుణ్యాలు అలవరచుకోని ఉద్యోగులను తగ్గించుకోవాలని కొన్ని కంపెనీలు ప్రయత్నిస్తున్నాయని సమాచారం.

# చిన్నారులపై వేధింపుల అడ్డుకట్టకు సహకరించడంలేదని.. ఎక్స్‌కు జరిమానా..

చిన్నారులపై వేధింపుల నిరోధానికి సామాజిక మాధ్యమం ఎక్స్ సహకరించడంలేదని ఆస్ట్రేలియా న్యాయస్థానం చర్యలు తీసుకొంది. ఆ సంస్థకు విధించిన జరిమానాను



సమర్థించింది.

చిన్నారులపై వేధింపుల నిరోధానికి ఎక్స్ ఏం చర్యలు తీసుకుంటుందో వెల్లడించాలని ఆస్ట్రేలియాలోని ఇ-సేఫ్టీ కమిషనర్ కోరారు. కానీ, వాటిని అందించడంలో ఆ సంస్థ విఫలమైంది. దీనిపై దిగువ న్యాయస్థానం సదరు సామాజిక మాధ్యమానికి 6,10,500 ఆస్ట్రేలియా డాలర్ల జరిమానా విధించింది. దీనిపై ఫెడరల్ కోర్ట్ ఆఫ్ ఆస్ట్రేలియాలో ఎక్స్ దరఖాస్తు చేసుకొంది. ఈ అంశంపై కోర్టు న్యాయమూర్తి స్పందిస్తూ.. నియంత్రణ సంస్థలు కోరిన సమాచారం ఇచ్చి తీరాలన్నారు. 2023 మొదట్లో తమ సంస్థ మస్క్ ఆధీనంలోకి వెళ్లిపోయిందని.. అందుకే తమకు పాత అంశాలపై బాధ్యతలుండవని ఎక్స్ వాదించింది.

విదేశీ కంపెనీలు విలీనాల తర్వాత ఆస్ట్రేలియా పరిధిలోని బాధ్యతలను తప్పించుకునేలా ఈవాదన ఉన్నట్లు ఇ- సేఫ్టీ కమిషనర్ న్యాయస్థానం తీర్పు తర్వాత పేర్కొన్నారు. తాము ఆ సంస్థపై సివిల్ ప్రొసీడింగ్స్ కూడా చేపడతామని వెల్లడించారు. దీనిపై ఎక్స్ వెంటనే స్పందించలేదు.

# 25 శాతం ఐఫోన్ల ఉత్పత్తి భారత్‌లోనే.. త్వరలోనే మరో నాలుగు స్టోర్లు

ప్రముఖ టెక్ సంస్థ యాపిల్ (భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. త్వరలోనే మరో నాలుగు యాపిల్ రిటైల్ స్టోర్లను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ముంబయి, దిల్లీలో ఉన్న స్టోర్లకు వచ్చిన ఆదరణ నేపథ్యంలో విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించింది. భారత్‌లో ఐఫోన్16 సిరీస్ తయారీ గురించి ఈసందర్భంగా ప్రస్తావించింది.

భారత్‌లో తమ స్టోర్లను పెంచడంపై యాపిల్ రిటైల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డీర్‌డ్రే ఓబ్రియన్ ఆనందం వ్యక్తంచేశారు. బెంగళూరు, పుణె, దిల్లీ-ఎన్సీఆర్, ముంబయిలో కొత్త స్టోర్లు తీసుకొస్తున్నట్లు ఈసందర్భంగా ఆయన వెల్లడించారు. ఐఫోన్ 16 సిరీస్ ఫోన్ల ఉత్పత్తిని భారత్‌లో ప్రారంభించినట్లు యాపిల్ వెల్లడించింది. 'మేడ్ ఇన్ ఇండియా' ఐఫోన్ 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ మోడళ్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.



వీటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలకు ఎగుమతులు చేయనున్నట్లు పేర్కొంది. రానున్న కొన్నేళ్లలో 25శాతం ఐఫోన్ల ఉత్పత్తి భారత్‌లోనే చేయాలని యాపిల్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఐఫోన్16 సిరీస్.. మేడ్ ఇన్ ఇండియా ఫోన్లు ఈ నెలలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. వచ్చే ఏడాదిలో కొత్త స్టోర్లు అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. 2017లోనే యాపిల్ భారత్‌లో ఐఫోన్ల తయారీని ప్రారంభించింది. 2023 ఏప్రిల్‌లోనే దిల్లీ, ముంబయిలో రెండు రిటైల్ స్టోర్లను ప్రారంభించిన విషయం తెలిసిందే.

# జియో సినిమా బిజినెస్ ఆఫీసర్‌గా యూట్యూబ్ ఇండియా మాజీ ఎండీ

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో సినిమా ( తన చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా యూట్యూబ్ ఇండియా మాజీ ఎండీ ఇషాన్ ఛటర్జీని నియమించింది. శుక్రవారం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. రిలయన్స్ - డిస్నీ మీడియా విభాగాల విలీనం వేళ ఈ నియామకం చోటుచేసుకుంది. దాదాపు 13 ఏళ్ల పాటు గూగుల్‌లో పనిచేసిన ఛటర్జీ.. గతంలో మెకెన్సీ, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి సంస్థల్లో పనిచేశారు. చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా జియో సినిమా మోనటైజేషన్ బాధ్యతలు చూడనున్నారు. వినియోగదారులకు మెరుగైన డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ అందిపుచ్చుకోవడానికి జియో సినిమా నిబద్ధతకు ఇది నిదర్శనమని జియో సినిమా ఓ ప్రకటనలో తెలిపింది.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy